Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 35 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శనివారం 01-02-2025 పేజీలు : 12 వెల : 2/-

### జన్మతః పౌరసత్వాన్ని బానిసల పిల్లల కోసం తీసుకొస్తే..

## ప్రపంచమంతా ఎగబడుతోంది: ట్రంప్



- బానిసల పిల్లలకు హక్కులు కల్పించాలనేదే జన్మతః పౌరసత్వం లక్ష్యమన్న ట్రంప్
- అర్హత లేని వాళ్లు కూడా ఆ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారని విమర్శ
- దీనిపై సుప్రీంకోర్టుకు వెళతానని వెల్లడి

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు పడుతున్నాయి: ద్రౌపది ముర్మూ



**ఢిల్లీ:** దేశ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ తెలిపారు. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా మధ్యతరగతివారేనని, వాళ్ల కోసం 8వ పేకమిషన్ను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ప్రసంగించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది మంది సొంతింటి కల నెరవేరుతోందని, 3 కోట్ల పేద

మిగతా 2లో

## కాంగ్రెస్ నేతలవి పైరవీలే తప్ప పోరాటాలు లేవు: కవిత



**హైదరాబాద్:** పదవుల కోసం పైరవీలు తప్ప.. ప్రాజెక్టుల కోసం కాంగ్రెస్ నేతలు పోరాటం చేయలేదని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలుగుప్పించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సాగునీటి ప్రాజెక్టులపై 'నీళ్లునిజాలు' పేరిట జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేయడం తగదని మండిపడ్డారు. రాజకీయాల కతీతంగా ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పోతిరెడ్డి పాడు ద్వారా ఎపికి జలాలు తరలించారని ధ్వజమెత్తారు. ఎపి ప్రభుత్వం అక్రమంగా రాయలసీమ, బనకచర్ల ప్రాజెక్టులను చేపడుతోందని కవిత విమర్శించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, బిఆర్ఎస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



### బంగారు గనిలో కొండచరియలు

## విరిగిపడి 10 మంది మృతి

**బమకో (మాలి) :** పశ్చిమ ఆఫ్రికాలోని మాలిలో విషాదం చోటు చేసుకుంది. కౌలికోరో ప్రాంతంలో బుధవారం బంగారు గనిలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 10 మంది మృతి చెందారు. గనిలో తవ్వకాలు జరుపుతుండగా కొండచరియలు ఒక్కసారిగా విరిగిపడడంతో ఈ దుర్ఘటన సంభవించింది. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే. ఈ ప్రమాదంలో మరి కొందరు గల్లంతు అయ్యారు. గనిలోకి బురద నీరు ప్రవేశించి కార్మికులను చుట్టుముట్టడంతో పాటు, కొందరు శిథిలాల కింద చిక్కుకుపోయారని గవర్నర్ కల్నల్ లామైన్ కపోరి సనొగో తెలియజేశారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. కాగా, నిరుడు జనవరిలో ఇదే ప్రాంతంలో కంగబా జిల్లాలో బంగారు గని కూలిపోయిన ఘటనలో 70మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆఫ్రికాలోనొ మూడు బంగారం ఉత్పత్తి దేశాల్లో మాలి ఒకటి.

**ఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి ఘట్టానికి చేరింది. మరో ఐదు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం, మద్యంతో పాటు ఉచిత హామీలు, శీష్ మహల్ అంశాలు కీలకంగా మారాయి. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించి.. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరింది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ల అభ్యర్థులు, నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరునున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారు.

- ప్రచారంలో నీరు, విషం..
- ప్రచారంలో మద్యం అంశం..
- ప్రచారంలో ఉచిత హామీలు..

## నీరు, విషం, మద్యం..

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో

# కీలక అంశాలు..




### అష్ట దిగ్భంధనం మధ్య.. ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం



**అబిడ్స్,సుల్తాన్బజార్, జనవరి31 :** గోషామహల్ స్థానిక ప్రజల నిరసనలు, వివిధ పార్టీల నాయకుల ముందస్తు అరెస్టులతో పోలీసుల అష్టదిగ్బంధనం మధ్య ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన, భూమి

మిగతా 2లో

## ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం: చంద్రబాబు



**అమరావతి:** ఎన్డీయే పక్షాలతో సమన్వయ సమావేశాలు పెట్టుకుని ఎంఎల్ సి ఎన్నికలలో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు కీలక సూచనలు చేశారు. ఎన్డియే కూటమి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్, రాజేంద్రప్రసాద్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఏ ఎన్నిక వచ్చినా గెలిచినప్పుడే సుస్థిర పాలన ఉంటుందని, తొలిసారి గెలిచినా, కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పని చేయాలని సూచనలు చేశారు. రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని చెప్పట్లేదని, గాడి తప్పిన వ్యవస్థలను సరిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు డిఎస్సి నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు చెప్పారు.

## పేదలు, మధ్య తరగతిపై లక్ష్మీదేవి కరుణ చూపాలి: మోడీ



- నేటి నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు
- అన్ని అంశాలపై చర్చ జరగాలన్న మోదీ
- వికసిత్ భారత్కు ఈ బడ్జెట్ ఊతమిస్తుందన్న ప్రధాని

**ఢిల్లీ :** దేశంలోని పేదలు, మధ్య తరగతిపై లక్ష్మీదేవి కరుణ చూపాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. లక్ష్మీదేవి మనకు సిద్ధి, బుద్ధిని ప్రసాదిస్తుందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఆవరణంలో పిఎం మోడీ మీడియాతో మాట్లాడారు. సమావేశాల్లో చర్చలకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని ఆశిస్తున్నామని, ఈ సమావేశాల్లో కీలక బిల్లులుపేదలు, మధ్య తరగతిపై లక్ష్మీదేవి

మిగతా 2లో

# వన్ నేషన్ - వన్ ఎలక్షన్ దిశగా అడుగులు పడుతున్నాయి: ద్రౌపది ముర్మూ

కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయని, వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులు పడుతున్నాయన్నారు.బ్యాంకింగ్ డిజిటల్ వ్యవస్థను తీసుకొచ్చామని, నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థ ఏర్పాటు చేశామని, మానవ సంహిత అంతరిక్ష యాత్రలు చేసే రోజు ఎంతో దూరంలో లేదని, కృత్రిమమేధ అభివృద్ధికి ఇండియా ఎఐ మిషన్‌ను ప్రారంభించామని ద్రౌపది తెలియజేశారు. డిజిటల్ సాంకేతికతలో భారత కీలక పాత్ర పోషిస్తోందని, సామాజిక న్యాయం, సమానత్వ సాధనకు డిజిటల్ సాంకేతికత వాడుతున్నామని, స్టార్టప్‌లు, క్రీడలు, అంతరిక్ష రంగాల్లో యువత దేశానికి వన్నె తెస్తోందని, మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలకపాత్ర పోషిస్తున్నారని ముర్మూ ప్రశంసించారు. 3 లక్షల మంది మహిళలను లక్‌పతి దీదీలుగా మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, డ్రోన్ దీదీ స్కీమ్.. మహిళలకు ఉపయోగపడుతోందన్నారు. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించామని, భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మారుస్తామన్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించారు. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడంలో రైతులు, సైనికులు, సైన్స్‌తో పాటు పరిశోధనలు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ పవర్ హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. దేశంలోని విద్యా సంస్థల్లో పరిశోధనలను ప్రోత్సహించేందుకు 50 వేల కోట్ల రూపాయల వ్యయంతో నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ స్థాపించాము. మధ్యతరగతి గృహాలు, గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అలాగే చిన్న వ్యాపారులకు సైతం రుణాలను రెట్టింపు చెసినట్లు చెప్పారు. మహాకుంభ్‌లో ఉత్సవం జరుగుతోందని, మౌని అమావాస్య నాడు జరిగిన ప్రమాదం పట్ల నా సంతాపాన్ని తెలియజేస్తున్నాను అని అన్నారు. అలాగే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళులర్పిస్తున్నానని అన్నారు. భారతదేశంలో నిర్మించిన గగన్‌యాన్‌లో భారతీయ పౌరుడు అంతరిక్షంలోకి వెళ్ళే రోజు ఎంతో దూరంలో లేదని వ్యాఖ్యానించారు. కొన్ని రోజుల క్రితం స్పేస్ డాకింగ్‌లో విజయం సాధించడం వల్ల భారతదేశం తన స్వంత స్పేస్ స్టేషన్‌ను కలిగి ఉండటానికి మార్గం మరింత సులభతరం చేసిందన్నారు. దేశంలో మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందన్నారు. విద్యకు ఎవ్వరు కూడా దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతో మాతృభాషలో విద్యకు అవకాశాలు అందిస్తున్నామన్నారు. 13 భారతీయ భాషల్లో వివిధ రిక్రూట్‌మెంట్ పరీక్షలను నిర్వహించడం ద్వారా భాష సంబంధిత అడ్డంకులు తొలగుతాయని భావించామని, అందుకే భాషా పరంగా ప్రాముఖ్యత ఇచ్చామన్నారు రాష్ట్రపతి ముర్మ. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న 6 కోట్ల మంది సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య బీమా కల్పించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు.

# నీరు, విషం, మద్యం.. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కీలక అంశాలు..



ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా.. కొన్ని స్థానాల్లో స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు. ఓటర్ల మూడ్‌ను నిర్ణయించేది కావడంతో మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి.

**ప్రచారంలో నీరు, విషం..**

ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని యమునా నదిలో విషం కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం మొదలైంది. దీనిపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానా ప్రజలు దేశభక్తులని, వారిపై ఇలాంటి ఆరోపణలు సరికాదని ప్రధాని అన్నారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. దీనిపై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం అంశాలు కీలకంగా మారాయి.

**ప్రచారంలో మద్యం అంశం..**

మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకున పెట్టారు. పట్‌పర్‌గంజ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చౌదరి తరపున ప్రచారానికి వచ్చిన రాహుల్.. మద్యం కుంభకోణానికి మనీష్ సిసోడియా సూత్రధారి అంటూ ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్‌ను కార్నర్ చేసిన అర్వింద్ కేజ్రివాల్.. శీష్ మహల్‌లో నివసించే వారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు. ప్రధాని మోదీ, కేజ్రీవాల్ దొందూ దొందే అన్నారు. అద్దాల మేడల్లో ఉంటున్న వారు ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వుతున్నారంటూ ఆప్ కౌంటర్ ఇచ్చింది. శీష్ మహల్ ను ప్రధాని నరేంద్ర మోదీ కూడా టార్గెట్ చేశారు. మురికివాడలను ప్యాలెస్‌లుగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన వారు అద్దాల ప్యాలెస్‌లో నివసిస్తున్నారంటూ అర్వింద్ కేజ్రివాల్‌ను టార్గెట్ చేశారు.

**ప్రచారంలో ఉచిత హామీలు..**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు. ఢిల్లీ ప్రజలకు 15 హామీలను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ హామీల గురించి చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన బడా నాయకులు కూడా హామీలను ప్రస్తావిస్తూ ఓట్లు అడుగుతున్నారు. పట్పర్‌గంజ్ ర్యాలీలో ప్రధాని మోదీ కూడా హామీల గురించి ప్రస్తావించారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేరుస్తుందని ప్రధాని చెప్పారు. బీజేపీ హామీలను మోదీ హామీలుగా పరిగణించాలని..ప్రతి పని పూర్తి అవుతుందని చెప్పారు.ఢిల్లీ ఎన్నికల చివరి రౌండ్‌లో కాంగ్రెస్ కూడా 5 హామీలతో ప్రచారం చేస్తోంది. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2015 నుంచి ఆప్ ఇక్కడ అధికారంలో కొనసాగుతోంది. మరోసారి అక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే కేజ్రీవాల్‌ను అక్కడ గద్దె దించి అధికార పీఠాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో మెరుగైన ఫలితాలతో పరువు నిలుపుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

# పేదలు, మధ్య తంగతిపై లక్ష్మీదేవి కరుణ చూపాలి: మోడీ

తీసుకరావడంతో పాటు అన్ని అంశాలపై చర్చ జరగాలన్నారు. వికసిత్ భారత్‌కు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందని, ఎన్ డిఎ 3.%ా%లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడుతున్నామని, ఈ బడ్జెట్ ప్రజల్లో విశ్వాసం నింపడంతో పాటు యువతకు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఇన్నోవేషన్, ఇన్వెస్ట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. మూడోసారి ప్రజలు ఎన్డీయేకు పట్టం కట్టారని కొనియాడారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చారిత్రక బిల్లులు ప్రవేశపెడుతున్నామన్నారు. భారత శక్తి సామర్థాలు మనకు విశేష గుర్తింపును ఇస్తున్నాయని, పార్లమెంటు చర్చల్లో సభ్యులందరూ భాగస్వాములు కావాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కాసేపట్లో ప్రారంభం కానున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. కాసేపటి క్రితం పార్లమెంట్ కు చేరుకున్న మోదీ... పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. బడ్జెట్ సమావేశాల్లో అన్ని అంశాలపై చర్చ జరగాలని ఈ సందర్భంగా ప్రధాని అన్నారు. దేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలపై లక్ష్మీదేవి కరుణ చూపాలని ఆకాంక్షించారు. బడ్జెట్ సమావేశాల్లో అర్థవంతమైన చర్చకు ప్రతిపక్షాలు సహకరించాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని కోరుతున్నానని చెప్పారు. వికసిత్ భారత్ కు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని అన్నారు. రీఫామ్, పర్ఫామ్, ట్రాన్స్ఫామ్ లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని మోదీ తెలిపారు. ఇన్నోవేషన్, ఇన్ క్లూజన్, ఇన్వెస్ట్ మెంట్ లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. కొత్త విధానాలతో ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. అంతర్జాతీయంగా మన దేశ పరపతి పెరుగుతోందని చెప్పారు. 2047 కల్లా మన దేశం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటుందని అన్నారు.పార్లమెంట్ సెషన్ ప్రారంభం కావడానికి ముందు దేశంలో 'అగ్గి రగిల్చేందుకు' బహుశా 2014 తరువాత మొదటి సారిగా విదేశాల నుంచి ఎటువంటి ప్రయత్నమూ జరగలేదని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారంచెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ముందు విలేకరులతో మాట్లాడిన ప్రధాని మోడీ ప్రతిపక్షాల తీరుపై కూడా వ్యంగ్యోక్తులు విసిరారు. 2014 దరిమిలా ప్రతి సెషన్‌కు ముందు ఏదో ఒక అలజడి రేకెత్తించేందుకు విదేశాల్లో కొందరు సిద్ధంగా ఉండేవారని, అటువంటి యత్నాలను ఎగసనదోసేవారికి ఇక్కడా కొరత ఉండేది కాదని ఆయన ఆరోపించారు. (బహుశా 2014 తరువాత మొదటిసారిగా పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌కు ఒకటి రెండు రోజుల ముందు విదేశాల నుంచి అగ్గి రగిల్చేందుకు ఎటువంటి యత్నమూ జరగలేదు' అని అన్నారు. 'విదేశాల్లో ఎక్కడ నుంచీ అగ్గి రగిల్చే యత్న ఏడీ జరగకనపోవడం గల పది సంవత్సరాల్లో మొదటిసారిగా చూస్తున్నాను' అని ప్రధాని చెప్పారు.తన ప్రభుత్వం మూడవ విడత శనివారం తన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండడంతో, నిరుపేద, మధ్య తరగతి వర్గాలవారిని లక్ష్మీదేవి కనికరించాలని తాను ప్రార్థించినట్లు తెలియజేశారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించడంలో కొత్త విశ్వాసాన్ని, శక్తిని ఈ బడ్జెట్ సెషన్ ఇస్తుందనే దృఢనమ్మకాన్ని మోడీ వ్యక్తం చేశారు. సర్వతోముఖ అభివృద్ధి కోసం తన ప్రభుత్వం మూడవ విడత మిషన్ తరహాలో వ్యవహరిస్తోందని ఆయన చెప్పారు. సృజనాత్మకత, సమ్మిళితం, పెట్టుబడి ప్రభుత్వ ఆర్థిక అజెండాను తీర్చిదిద్దాయని ఆయన తెలిపారు. ఈ సెషన్‌లో పలు చరిత్రాత్మక బిల్లులు చేపట్టనున్నట్లు, దేశ పటిష్ఠతకు సమగ్ర చర్చ అనంతరం అవి చట్టాలు కానున్నట్లు మోడీ చెప్పారు. 'ముఖ్యంగా, మహిళలు సమాన హక్కులు పొందేందుకు, వర్గ లేదా మతవిశ్వాస ఆధారిత వివక్ష తొలగించేందుకు వీలుగా వారి సాధికారతకు ఈ సెషన్‌లో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోనున్నారు' అని ఆయన సూచించారు. ప్రతి ఎంపి, ముఖ్యంగా యువ ఎంపిలు ఈ సెషన్‌లో 'వికసిత్ భారత్' అజెండాకు దోహదం చేస్తారనే దృఢనమ్మకాన్ని కూడా మోడీ వ్యక్తం చేశారు. 'సంస్కరణ, వ్యవహరణ, పరివర్తన' మంత్రం గురించి మోడీ వక్కాణిస్తూ, శీఘ్రతర అభివృద్ధిని సాధించవలసి ఉంటుందని, సంస్కరణపైననే గరిష్ఠ స్థాయిలో ప్రాధాన్యం ఉందని చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలసి వ్యవహరించవలసి ఉంటుందని, ప్రజల భాగస్వామ్యం ద్వారా పరివర్తనను చూడవచ్చునని ఆయన సూచించారు.

'మనది పిన్న వయస్క దేశం%ు% ఇప్పుడు 2025 వయోవర్గంలో ఉన్న యువజనులు 45, 50 ఏళ్ల వారు అయినప్పుడు వారి అభివృద్ధి భారతదేశ అతిపెద్ద లబ్ధిదారులు అవుతారు. వారి వయో దశలో వారు విధాన నిర్ణయ వ్యవస్థలో కూర్చుంటారు. వారు గర్వంగా అభివృద్ధి చెందిన భారత్‌తో పాటు ముందుకు సాగుతారు' అని మోడీ పేర్కొన్నారు. ఈ బడ్జెట్ సెషన్‌లో ఎంపిలు అందరూ అభివృద్ధి భారతం సంకల్పాన్ని పటిష్ఠం చేసేందుకు కృషి చేస్తారని మోడీ అన్నారు. 'ముఖ్యంగా మన యువ ఎంపిలకు ఇది సువర్ణావకాశం, ఎందుకంటే ఇప్పుడు సభలో మరింత చైతన్యం, భాగస్వామ్యంతో అభివృద్ధి భారత ఫలాలను వారు తమ కళ్ల ముందు చూడగలరు. అందువల్ల ఇది యువ ఎంపిలకు అమూల్య అవకాశం' అని ప్రధాని అన్నారు. 'మనం ఈ బడ్జెట్ సెషన్‌లో దేశం ఆశలు, ఆకాంక్షల సాఫల్యానికి కృషి చేయగలమని ఆశిస్తున్నాను' అని మోడీ చెప్పారు. కాగా, శుక్రవారం బడ్జెట్ సెషన్ ప్రారంభానికి ముందు లోక్‌సభలో సమీకృతమైన పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఎనిమిదవ సారి శనివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు.

# హైదరాబాద్ మెట్రోకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు దక్కేనా?



**హైదరాబాద్ :** నగరానికి మెట్రో రెండో దశ విస్తరణ అత్యంత కీలకంగా మారింది. కేంద్ర వాటాతో కలిసి తొలిసారిగా చేపడుతున్న ఈ ప్రాజెక్టు మొత్తం విలువ రూ. 24వేల కోట్లు కాగా, ఇందులో కేంద్రం నుంచి 18శాతం మేర ఆర్థిక సహకారం అందాల్సి ఉంది. ప్రస్తుతం ఫేజ్-2 విస్తరణ కోసం అనుమతులు కోరుతూ కేంద్రానికి పంపిన ప్రతిపాదనలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు అత్యంత ముఖ్యంగా మారాయి. కేంద్రం నుంచి వచ్చే వాటా ఆధారంగా ప్రాజెక్టు పనులు ముందుకు సాగనున్నాయి.హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించాలని, రూ. 24,269 కోట్ల అంచనా వ్యయంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ప్రాజెక్టుగా నిర్మించేందుకు డీపీఆర్ రూపొందించారు. ఇందులో కేంద్రం 18శాతం వాటాగా రూ. 4,230 కోట్లు.. రాష్ట్ర ప్రభుత్వం 30శాతం వాటాగా రూ.7,313 కోట్లు.. లోన్ల రూపంలో 11,693.. పీపీపీ కంపొనెంట్‌గా రూ. 1033 కోట్లతో వచ్చే నాలుగేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు ప్రణాళికలను హెచ్ఎంఆర్ఎల్ సన్నాహాలు చేసింది.

**డీపీఆర్‌కు మోక్షం లేదు..**

ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టుకు ఆమోద ముద్ర ఇప్పటికీ పడలేదు. 76 కిలోమీటర్ల పొడవునా నగరం నలువైపులా విస్తరించేలా హెచ్ఎంఆర్ఎల్ రూపొందించిన డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టును, రాష్ట్ర కేబినెట్ ఆమోదంతో.. నవంబర్ మొదటి వారంలోనే కేంద్రానికి చేరింది. కానీ ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఓవైపు ఫేజ్-2 మెట్రోను ప్రతిష్ఠాత్మకంగా చేపట్టామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందే తప్పా.. అందుకు తగినట్లుగా నిధుల సేకరణ అంశం క్షేత్రస్థాయిలో విరుద్ధంగా ఉన్నాయి. ఇప్పటికీ ఫైలును కదలించే విషయంలో రాష్ట్ర సర్కారు ఉత్సాహానికి కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. అదేవిధంగా కీలకమైన డీపీఆర్‌కు ఇప్పటి వరకు ఆమోదం లభించకపోవడంతో.. నిధుల సర్దుబాటు ఎలా ఉంటుందనేది ఇప్పుడు మెట్రో వర్గాలను ఆందోళన కలిగిస్తోంది.

**కేటాయింపులు ఉంటాయా?**

కేంద్రం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌పై రాష్ట్ర ప్రభుత్వం గంపెడాశలు పెట్టుకున్నది. ఈ క్రమంలో మెట్రో ఫేజ్-2 ప్రతిపాదనలకు కేంద్రం బడ్జెట్ కేటాయింపులు జరిగితే.. ప్రాజెక్టుకు భవిష్యత్తులో నిధుల కొరత తలెత్తే పరిస్థితి ఉండదు.

లేదంటే ప్రభుత్వమే సొంతంగా నిధులు సేకరించుకుని ప్రాజెక్టులను పట్టాలెక్కించాల్సిన పరిస్థితి రానుంది. ఇక ఇతర బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి సేకరించే దాదాపు రూ. 11,000 కోట్లకు కేంద్రం పూచీకత్తుగా ఉంటుంది. ఈ విషయంలోనూ కేంద్రం ఎలాంటి మెలిక లేకుండా ఆమోదం తెలిపితేనే నగరానికి రెండో దశ మెట్రోకు తుది రూపం రానుంది.

## జన్మతః పౌరసత్వాన్ని బానిసల పిల్లల కోసం తీసుకొస్తే.. ప్రపంచమంతా ఎగబడుతోంది: ట్రంప్

**అమెరికా :** అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలను స్వీకరించిన వెంటనే పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై డొనాల్డ్ ట్రంప్ సంతాకాలు చేశారు. ఇందులో జన్మతః పౌరసత్వం లభించే హక్కును రద్దు చేయడం ఒకటి. ఇది వివాదాస్పదం కావడంతో కోర్టు ఆ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.బానిసల పిల్లల కోసం తొలి నాళ్లలో జన్మతః పౌరసత్వం చట్టాన్ని తీసుకొచ్చారని ఆయన తెలిపారు. బానిసల పిల్లలకు హక్కులు కల్పించాలనేదే ఆ చట్టం ప్రాథమిక లక్ష్యమని చెప్పారు. అంతేకానీ, ప్రపంచం మొత్తం అమెరికా మీద పడిపోవడానికి కాదని అన్నారు. ఎంతో మంది అమెరికాకు వస్తున్నారని... అర్హత లేని వాళ్లు కూడా ఆ చట్టాన్ని ఉపయోగించుకుంటున్నారని... దీంతో, అర్హత లేని వ్యక్తుల పిల్లలకు ఇక్కడ పౌరసత్వం లభిస్తోందని చెప్పారు. ఎంతో గొప్ప ఉద్దేశంతో తీసుకొచ్చిన జన్మతః పౌరసత్వం చట్టం దుర్వినియోగం అవుతోందని అన్నారు. దీనిపై తాను సుప్రీంకోర్టుకు వెళతానని చెప్పారు. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందనే విశ్వాసంతో ఉన్నానని తెలిపారు.

మరోవైపు, ఈ చట్ట ప్రకారం తల్లిదండ్రుల వలస స్థితితో సంబంధం లేకుండా... అమెరికాలో జన్మించిన వారందరికి జన్మతః పౌరసత్వం లభిస్తుంది. ఈ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై సంతకం చేశారు. దీనిపై డెమోక్రాట్లు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు కోర్టుల్లో 5 దావాలు వేశాయి. వీటిలో సియాటిల్ లోని ఫెడరల్ కోర్టు తీర్పును వెలువరించింది. ట్రంప్ ఆదేశాలు రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొన్న కోర్టు... ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా ఆపివేసింది.

## ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి సిఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**హైదరాబాద్:** గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోషామహల్ మైదానంలో 26.3 ఎకరాల్లో రెండు వేల పడకలతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవన నిర్మాణం చేపట్టనున్నారు. రూ.2400 కోట్లతో 14 అంతస్తుల్లో ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని నిర్మిస్తున్నారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 30 విభాగాల్లో వైద్య సేవలు అందించనున్నారు. కొత్త ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీలు చేపట్టే విధంగా సౌకర్యాలు కల్పించనున్నారు. అన్నిరకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రతి విభాగినికి ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్లు, ప్రతి థియేటర్‌కు అనుబంధంగా పోస్ట్ ఆపరేటివ్, ఐసియు వార్డులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఒకే చోట అన్నిరకాల డయాగ్నసిస్ సేవలు, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మార్చురీ, స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఫెసిలిటీస్ కూడిన ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ యూనిట్లకు రూపకల్పన చేశారు.

అలాగే అండర్ గ్రౌండ్ రెండు ఫ్లోర్లలో పార్కింగ్, ఆసుపత్రి సమీపంలో ఫైర్ స్టేషన్, ఆసుపత్రి చుట్టూ విశాలమైన రహదారులు, ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడికైనా ఫైర్ ఇంజిన్లు, అంబులెన్స్‌లు తిరిగే మార్గాలు, దివ్యాంగులు ఆసుపత్రిలోకి రాకపోకలు సాగించేందుకు వీలుగా ర్యాంప్‌లు, ఆసుపత్రిలోని రోగులకు సహాయకులుగా వచ్చే వారు సేద తీరేందుకు డార్మెటరీలు, క్యాంటీన్, మరుగుదొడ్లు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర్ నరసింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తదితరలు హాజరయ్యారు.

## అష్ట దిగ్బంధనం మధ్య.. ఉస్మానియా నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం

పూజ చేశారు. గోషామహల్ పోలీస్ స్టేడియం ఆవరణలో ఉస్మానియా దవాఖాన నూతన భవనాన్ని నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలసిందే. ఈ నిర్ణయాన్ని స్థానిక ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గోషామహల్ పరిరక్షణ సమితిని ఏర్పాటు చేసి వివిధ పార్టీల నాయకులు ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించడంతో పాటు ప్రతి నిత్యం నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కానీ ప్రభుత్వం మాత్రం ఉస్మానియా దవాఖానాను ఇక్కడే నిర్మిస్తామని ప్రకటించి శంకుస్థాపన చేసింది. ఈ శంకుస్థాపనను అడ్డుకునేందుకు గోషామహల్ పరిరక్షణ సమితితో పాటు వివిధ పార్టీల నాయకులు శతవిధాల ప్రయత్నం చేసినా పోలీసులు మాత్రం ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేసి వెళ్లిపోయారు.

**ముందస్తులు అరెస్టులు...**

ఉస్మానియా ఆస్పత్రి నూతన భవనానికి శంకుస్థాపన సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్, ఆశిష్ కుమార్ యాదవ్, సురేష్ ముదిరాజ్‌లతో పాటు పలువురు బీజేపీ నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇదిలా ఉండగా షాహినాయత్ గంజ్, మంగళ్‌హాట్, బేగంబజార్, సుల్తాన్‌బజార్, అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వివిధ పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేసి సాయంత్రం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌కుమార్ గౌడ్, ఆశిష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అరెస్టులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అక్రమంగా అరెస్టులు చేసి ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖాన నూతన భవనాన్ని నిర్మిస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**అడ్డుకునేందుకు ప్రయత్నించిన పలువురు అరెస్టు**

గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖాన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పలువురిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కార్పొరేటర్ లాల్ సింగ్, బీజేవైఎం నాయకులు రాము, గోషామహల్ పరిరక్షణ సమితి అధ్యక్షులు వినోద్ యాదవ్, తెలుగు దేశం పార్టీ నాయకులు కేడీ దినేశ్, బీఆర్ఎస్ నాయకులు దత్తు, అశోక్ ముదిరాజ్ తదితరులు పోలీస్ స్టేడియం ముందు నిరసనకు దిగారు.

## చేద్దామా.. 75 చాలెంజ్!




ఇప్పుడంతా.. '75 హార్డ్ చాలెంజ్' ట్రెండ్ కొనసాగుతున్నది. 2025 నూతన సంవత్సర తీర్మానాల్లో.. ఇప్పుడిదే వైరల్‌గా మారింది. దీని గురించి కొత్తగా వింటున్నవారు మాత్రం.. '75 హార్డ్ చాలెంజ్' అంటే ఏమిటి? దీని నియమాలేంటి? దీన్ని కొనసాగించడం వల్ల కలిగే లాభాలేంటి? నష్టాలేంటి? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈక్రమంలో '75 హార్డ్ చాలెంజ్' గురించి వ్యాయామ నిపుణులు ఇలా వివరిస్తున్నారు.'75 హార్డ్ చాలెంజ్'లో కఠిన నియమాలను పాటించాల్సి ఉంటుంది. అందులో ప్రధానమైనది.. 75 రోజులపాటు ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌కు, మద్యానికి దూరం పాటించాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు చొప్పున 45 నిమిషాలపాటు వ్యాయామం చేయాలి. ఈ రెండు వ్యాయామాల్లో ఒకటి కచ్చితంగా ఇంటి బయటే చేయాల్సి ఉంటుంది. పార్క్, జిమ్, ఆరుబయట ప్రదేశాలను ఎంచుకోవచ్చు. రోజూ మూడు లీటర్ల మంచినీళ్లు తాగాలి. ప్రతిరోజూ కనీసం 10 నిమిషాలపాటు ఒక నాన్ ఫిక్షన్ పుస్తకం చదవాలి. కొంచెం కష్టమైనా.. ఇష్టంగా ఫాలో అయిపోతే మానసికంగా, శారీరకంగా ఎంతో మార్పు కనిపిస్తుందని వ్యాయామ నిపుణులు చెబుతున్నారు.అంతేకాదు.. ఈ చాలెంజ్‌లోకి దిగినవారిలో చాలామంది.. 75 రోజులు పూర్తయినా ఈ నియమాలను కొనసాగిస్తూనే ఉన్నారట. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, ఆహార అలవాట్లు మెరుగుపడటం, పుస్తకాలు చదివే పద్ధతిలోనూ వారు చాలా మార్పులు గమనిస్తున్నారట. 75 రోజులపాటు ఫాలో కావడం వల్ల.. ఈ చాలెంజ్ ప్రభావాలు త్వరగా వదిలిపోవని నిపుణులు చెబుతున్నారు. బయటి ఆహారాన్ని మానేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు డబ్బుకూడా ఆదా అవుతుందని అంటున్నారు. ఇక పుస్తకాలు చదవడం.. ఆలోచనా విధానంలో మార్పులు తీసుకొస్తుంది. ఇలా.. ఇష్టపడి చేస్తే చాలెంజ్‌ను పూర్తి చేయడంతోపాటు దీర్ఘకాలంపాటు కొనసాగించవచ్చని సలహా ఇస్తున్నారు.

# ప్రాథమిక పాఠశాల లో దాతల సహకారంతో వాటర్ బాటిల్స్ వితరణ



**సత్యమేవజయతే మనూర్**ఎంపియుపీయస్ అతిమ్యాల్ పాఠశాలలో రమణ సార్ చొరువతో సంగీత రమేష్ సహకారంతో స్టీన్ లెస్ స్టీల్ వాటర్ బాటిల్స్ ను మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగీత రమేష్ కి, రమేష్ రాఘవేంద్రన్ కి మరియు కుమారుడు విష్ణు కి పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలపడం జరిగింది.

# శ్రీశ్రీశ్రీ పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** శంకరంపేట్ (ఏ) పట్టణంలోని ప్రియాంక కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై అమ్మ తీగ పూజలు నిర్వహించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేశ్, భూత్కూరి సుభాష్, ఆలయ నిర్మాణ కర్తలు ఫణి కుమార్ చారి, కుమ్మరి మల్లేశం, భారత్ గ్యాస్ ప్రవీణ్ మరియు ప్రియాంక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్** మెదక్ జిల్లా శంకరంపేట్ (ఏ) మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు సురేష్ గౌడ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, బూత్కూరి లింగయ్య సార్, బూత్కూరి సుభాష్, చాంద్ పాషా, లోక కిషన్, కమలాపూర్ మాజీ సర్పంచ్ రాములు, భూపతి పండరి, కలాలి జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్య మేవ జయతే మనూర్** మనూర్ మండలం బెల్లాపూర్ గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి కూతురి వివాహం పట్టణంలోని హెచ్ఆర్ ఫంక్షన్ హాల్లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు రాష్ట్ర యువ నాయకులు మహా రెడ్డి రోషన్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ ముజామిల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముజీబ్ పాటిల్.నాయకులు ప్రసాద్, ముజిబ్,సురేష్ తదితరులు ఉన్నారు.

# రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి





**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సాపూర్ నియోజకవర్గం, చిలప్ చెడ్ మండలం చిలప్ చెడ్ గ్రామానికి చెందిన కే.మాధవి కి ఆపరేషన్ నిమిత్తం 2,00000/రెండు లక్షల రూపాయల సీఎంఆర్ ఎఫ్ ఎల్వోసీ చెక్కును ఒక లక్ష రూపాయల 100000/ ఎల్వోసీ ని అందజేసిన ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డిబాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం హైద్రాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఒక లక్ష రూపాయల ఎల్వోసీ పత్రాన్ని సునితారెడ్డి అందజేశారు నర్సాపూర్ నియోజకవర్గం కౌడిపల్లి తాండాకి చెందిన కేతావత్ హస్లీ కి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున ఇందుకు గాను ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒకలక్ష రూపాయల ఎల్వోసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారుకౌడిపల్లి మండలంనర్సాపూర్ నియోజకవర్గం హైదరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భాదిత కుటుంబ సభ్యులకు సునితారెడ్డి అందజేశారు ,ఆమె మాట్లాడుతూ ఆసుపత్రుల్లో చికిత్స కోసం పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతి



**సత్యమేవ జయతే - గుమ్మడిదల**గుమ్మడిదల మున్సిపాలిటి కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తా వద్ద ప్రజా యుద్ధనౌక గద్దర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా ప్రజా యుద్ధనౌక పాటల పెద్దన్న గద్దర్ అభిమాన సంఘం సభ్యులు జన చైతన్య కళా సంస్థ అధ్యక్షుడు ముద్దంగుల ఎల్లయ్య మాట్లాడుతూ.. గద్దర్ జీవితమంతా త్యాగాల మాగాణి పోరాటాల సూర్యుడు ఉద్యమాల తొలిపొద్దు ప్రశ్నించె గోంతు పాటల పూతోట మలిదశ తెలంగాణ ఉద్యమంలో యావత్ ప్రపంచ స్థాయిలో ఓ వేలుగు వెలిగిన దళిత భహుజన ఉద్యమ కేరటం పోరాటాల బావుట ఎగరవేసిన అమరుడు మాకు ఆదర్శ ప్రాయుడు గద్దర్ తో కలిసున్న జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆయన ఆశయాల పల్లకినీ మోసుకెల్తామని ఆత్మీయ ఘన నివాళులు తెలిపారు కార్యక్రమంలో తుడుం శ్రీనివాస్, నీరుడి రమేష్, శివకుమార్, తేలు నరసింహ, బొమ్మల మైసయ్య, తాజ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహా రెడ్డి, రాష్ట్ర యువజన సంఘాల సమితి ప్రతినిధులు మంద భాస్కర్ రెడ్డి, నిరుడు విష్ణువర్ధన్, బాల్ రాజ్ చేన్నంశెట్టి సూర్యనారాయణ, దేవాలయ కమిటి అద్యక్షులు మద్దుల బాల్ రెడ్డి,ఆకుల సత్యనారాయణ, రైతు సంఘం అద్యక్షులు అమ్మగారి సధానంద రెడ్డి, ఎండి అన్వర్, రమణ రెడ్డి, తదీతరులు పాల్గోన్నారు.

# టేక్మాల్ శాహేదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు.

## ఈనెల 2వ తేదీన ప్రారంభం 4వ తేదీన ముగింపు.



**సత్యమేవ జయతే: టేక్మాల్** విశ్వమే తన కుటుంబం...ప్రేమనే మతం...మానవత్వనికి దైవత్వనికి అను సందానమే భక్తి అనే నానుడిని చాటుతూ. చిన్న, పెద్ద ,తారతమ్యం లేకుండా అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి...భగవంతుని దృష్టిలో మానవులు అందరూ సమానులు అని చాటి చెప్పే ఫీర్ షాహ్ మహమ్మద్ మారుఫ్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ ( ర.అలై) 197 సంవత్సరం ఉర్సు ఉత్సవాలు శాబాన్ ఈనెల 2,3,4 వ తేదీన టేక్మాల్ దర్గా ఆశ్రమంలో జరగనున్నాయి. ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరపటం అనవాయితిగా వస్తుంది. ప్రతి సంవత్సరం శాబాన్ నెలల్లో శాహెదల్లా ఖాద్రీ ఉర్సు ఉత్సవాలు అత్యంత వైభవంగా, సంప్రదాయకంగా జరుగుతాయి. శాహెదల్లా ఖాద్రీ (ర.అలై )యొక్క వంశ పరంపర పన్నెండు శకంలో హజ్రత్ బాబా ఫరీద్ మసూవుద్ గంజె శకర్ (ర.అలై)తో కలుస్తుంది. వీరు ఫారోఖీ హజ్రత్ ఫారొఖై ఆజమ్ రజి అల్లా షతరలా “అన్హు”వంశంకు చెందిన వారని చరిత్ర ఉంది. ఫీర్ శాహెదల్లా ఖాద్రీ (ర.అలై) దైవస్వరూపులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కర్నూల్ యందు హజ్రత్ మహ్మద్ రజా ఫారోఖీ (అలియాస్)రజామియా గృహంలో 1175.హిజ్రీలో దివ్య జ్యోతిగా వెలుగొందారు.వీరి తాత హజ్రత్ షేక్ మహ్మద్ హామీద్ అలియాస్ కరీముల్లా త:హజ్రత్ షేక్ ఫత ఉల్లా (ర.అలై )పాక్ పటాన్ నుండి కర్నూల్ కు వలస వచ్చి కర్నూలు ను తమ చిరకాల నివాసంగా ఏర్పాటు చేసుకున్నారు. 1200 హిజ్రీలొ విరి అధ్యాత్మిక గురువు గారైన హజ్రత్ మగ్ధుమ్ మోహి ద్దిన్ అలియాస్ సయ్యాదామియా( ర.అలై)విరికి ఖాద్రియా, చిష్తియా,అందు శిష్యను గ్రహన్ని ప్రసాదించారు. హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ గారు నలభై ఏళ్ల వయస్సులో కర్నూల్ నుండి హైదరాబాద్ వచ్చినట్టు చరిత్ర 1249 హిజ్రీలొ టేక్మాల్ లో తమ పవిత్ర ఆత్మ పరమాత్ముని యందు లీనమైనారు.శాహెదల్లా ఖాద్రీ టేక్మాల్ కు నాలుగు సార్లు వచ్చారు అనిచరిత్ర చెబుతోంది.ఒక్క మారు 1243 హిజ్రీలొ హజ్రత్ సాహెబ్ హుస్సెన్ గారి కుమారుని మరణా వార్త విని వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియ పర్చడానికి వచ్చారుఅని,1245 హిజ్రి లొ మరొ మారు వచ్చి వారం రోజుల పాటు టేక్మాల్ లొ ఉన్నారు.1248 హిజ్రిలో సాహెబ్ హుస్సేన్ గారికి పుత్రబాగ్యం కలిగిందని మూడవ మారు టేక్మాల్ కు వచ్చారు. ఆ సమయంలో నే టేక్మాల్ స్థిరనివాసం ఏర్పాటు చేసుకొమ్మని ఆయన శిష్యులు వేడుకొన్నారు. 1249 హిజ్రీ శాబాన్ నెల రెండవ తేదీన శనివారం ఉదయం వీరి ప్రియ శిష్యులైన సాహెబ్ హుస్సేన్ గారిని తన చెంతకు చెర్చుకొని అప్పుడు శాహెదల్లా ఖాద్రీ అధ్యాత్మిక పుస్తకాలు, అందించిన తర్వాత అందరు భోజనాలు చేశారా, నాయనా , నా సమాధి పూర్తయ్యిందా. అని ప్రశ్నించారు. శిష్యులనుండి సమాధానం అందుకున్న కొద్ది సమయంలోనే అనూహ్యామైన శక్తి, తప శక్తి, బాహ్యామైంది.అల్లాహూ అనే దివ్య శబ్దంతొ ఆ ప్రాంతం నిర్మానుష్యంగా మారింది. ఆ ప్రాంతం అంతా సుగంధ భరితమై దివ్య క్రాంతమైంది. పలు మహిమల ఫలితంగా శాబాన్ నెల రెండవ తేది1249 హిజ్రీ (కీర్తి శకం) 1834 సంవత్సరంన అధ్యాత్మిక బొధనలు, అల్లహూ మహిమలు చూపిన తర్వాత తమ పంచ ప్రాణాలు వదిలిపెట్టి ఐక్యం అయ్యారు. శరీరం నుండి ప్రాణాలు కోల్పోయిన దివ్య శక్తులు మాత్రం వేరుకావన్న సత్యాన్ని నిరూపించారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఫీర్ హజ్రత్ శాహెదల్లా ఖాద్రీ గారి ఉర్సు 3వ మరియు 4 వ శాబాను హిజ్రీ నాడు ఉత్సవాలు టేక్మాల్ ఆశ్రమంలో జరుగుతాయి.3వ శాబాన్ రోజున సందల్, 4,వ శాబాన్ రోజున దీపారాధన, ఖవ్వాలి, 3వ రోజున కార్యక్రమాల వితరణ కార్యక్రమాలు చేపడుతారు.ఉర్సు ఉత్సవాల కోసం శాహెదల్లా దర్గ రంగురంగుల ఆలంకణతో,కన్నూలు మీర్ మీట్లు గొలిపే వివిధ విద్యుత్ దీపాలంకరణ కాంతులతొ ముస్తాబు అయింది. ఈ ఉర్సు ఉత్సవాలను కుల మతాలకతితంగా అందరు సంఘటితంగా భక్తి శ్రద్దలతో జరుపుకొవడం విశేషం.ఇక్కడ ఉన్న గురువులసమాధులు ముస్లిలవైన్నప్పటికి, సూఫీయిజాన్ని చాటే ఈ దర్గా ఉత్సవాలకు అన్ని మతాలవారు పాల్గొంటారు. మానవులందరి దేవుడు ఒక్కడే అని చాటి చెప్పిన శాహెదల్లా ఖాద్రీ సర్వ మత,సమ్మతం. మత



సామరస్యనికి ప్రతికగా నిలుస్తాయి అనడానికి ఈ ఉత్సవాలు అద్దం పడుతొంది. మనిషి మనిషికి అడ్డ గొడలుగా ఏర్పడిన కుల వ్యవస్థ, మత జాడ్యంలొ మునిగి నైతిక విలువలు అధ్యాత్మిక చింతనకు దగ్గరై. హింసకు దూరమై సర్వమత సామరస్యం, ప్రేమ తత్వం,దైవత్వనికి సుమార్గం నిజమైన మాన వత్వం,తనను తాను తెలుసుకొనే మార్గాన్వేషణ తెలు స్తుందని ప్రతితి. విశ్వమే...కుటుంబం. ప్రేమే. మతం. మానవత్వనికి. దైవత్వనికి.అను సందానమే భక్తి అనే నానుడిని చాటూతూ అన్ని మతాల వారిని ఒక్క చోటకు చేర్చి దేవుని దృష్టిలో మానవులు అందరూ సమానమే చాటే ఉర్సు ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చక చక జరుగుతున్నాయి. శాహెదల్లా ఖాద్రీ ప్రజల దృష్టిలో ఆరాధ్యదైవంగా నిలిచారు.ఇక్కడ హిందు, ముస్లింలు, చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అందరూ సమైక్యంగా పార్ధనలు చేస్తారు.ఖురాన్, అధ్యాత్మిక కార్యక్రమాలు, ప్రబోధనలు ప్రవహిస్తాయి. పేదలు,ధనికులు,విభిన్న జాతులవారు,అందరూ అదరించబడుతారు.ఈ ఆశ్రమంలో పార్థనలు చేయడం వల్ల కోరిన కొరిక్కలు నెరవెరుతాయని ప్రజలు, భక్తుల ప్రగాఢ విశ్వాసం. తమ తమ మొక్కులు మెక్కిన భక్తులు, కోరికలు నెరవేరిన భక్త జనులు బీదలకు దాన దర్మాలు (నియాజు)చేస్తారు. మానసికంగా గాయ పడ్డా దీన జనులకు ఈ ఆశ్రమంలో అధ్యాత్మిక ప్రబోధనలతో మనశాంతి కలుగుతొంది. ఉర్సు ఉత్సవాలు టేక్మాల్ దర్గా ఫీఠదిపతి హజ్రత్ సయ్యద్ షా అహ్మద్ నూరుల్లా హుసేన్ ఖాద్రి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఉర్సు ఉత్సవాలు ఈ నెల ,2,3,4తేదీల్లో జరగనున్నట్టు ఫీఠదిపతి తెలిపారు. ఉర్సు ఉత్సవాలు ప్రారంభ సూచకంగా మొదటి రోజున 2వ తేదిన ఆదివారం వారం నాడు టేక్మాల్ పట్టణంలోని క్రింది వాడగల్లీ నుండి గ్రంథం ఊరేగింపు తిస్తారు. 3వ తేదిన హమ్ దావత్, ఖవ్వాలి,నాతే మైఫీల్, ధార్మిక, ప్రవచనాలు, నాతే మూశాయిరా,4వ తేదిన వితరణ కార్యక్రమం ఉంటుందని ఖాద్రి తెలిపారు.శాహెదల్లా ఖాద్రీ దర్గా ఉర్సు ఉత్సవాల కోసం హైదరాబాద్ కర్ణాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్, గుల్బర్గా, బీదర్, ప్రాంతాలతో పాటు, విదేశాలనుంచి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వసతులు,ఉచిత భోజనం,మంచి నీళ్ల సదుపాయాలు తదితర ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు ఉర్సు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయ వంతం చేయాలని నూరుల్లా హుస్సేని ఖాద్రీ కొరారు.


**టేక్మాల్ శాహేదల్లా ఖాద్రీ ఉర్సు ఉస్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలి!!**

దేశ వ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతులు సంతరించుకున్న టేక్మాల్ శాహేదల్లా ఖాద్రీ ఉర్సు ఉస్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని జిల్లా మైనార్టీ కాంగ్రెస్ చైర్మన్ షేక్ మజ్జార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంను కొరారు.ఈ మేరకు తాము రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారి దృష్టికి తిసుకెళు తున్నట్టు షేక్ మజ్జార్ తెలిపారు. టేక్మాల్ పీర్ శాహేదల్లా ఉర్సు ఉస్సవాలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలని ఈ మేరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మజ్జార్ తెలిపారు.

సత్యమేవ జయతే
శనివారం 01 ఫిబ్రవరి 2025

# తన సొంత నిధులతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రూపురేఖలు మార్చిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సడాకుల లక్ష్మణ్











**సత్యమేవ జయతే కొండాపూర్** కొండాపూర్ మండలంలోని చెర్ల గోపులారం పాఠశాల పెయింట్ లేకుండా అసలు ఇది పాఠశాలన అనే విధంగా ఉండేది. అయితే ఇక్కడికి ట్రాన్స్ఫర్ అయి వచ్చినటువంటి సడకుల లక్ష్మణ్ ప్రధానోపాధ్యాయుడు విద్యాలయం దేవాలయం లాంటిదని భావించి తన సొంత నిధులతో మండల ప్రాథమిక పాఠశాల కు పెయింట్ వేయించి రంగురంగుల డిజైన్లు వేయించి మహనీయుల కొటేషన్లు వ్రాయించి పాఠశాలను సుందరి కరణ గా మార్చినాడు. ఇప్పుడు ఈ పాఠశాలను చూసి చెర్ల గోపులారం గ్రామస్తులు ప్రధానోపాధ్యాయుడు సడాకుల లక్ష్మణులను గ్రామస్తులు అందరూ అభినందిస్తున్నారు. అభినందిస్తున్నారు. గ్రామస్తులు అందరూ పాఠశాలలోకి వెళ్లి చూస్తే అక్కడ పాఠశాలలో పెయింటింగ్స్,రకరకాల మాప్స్,ఎలక్ట్రిషన్స్,కాంపౌండ్ వాల్ పైన విద్యార్థులను ఆకర్శించే కార్టున్ బొమ్మలు,పాఠశాల ఆవరణం ఆహ్లాదకరంగా పచ్చని చెట్లతో కళకళలాడుతుంది. తరగతి గదులలోని గోడల పైన విద్యార్థులకు అర్ధమయ్యేట్లు అభ్యాసన సామర్థ్యలను రాయిచ్చారు. తన సొంత ఖర్చులతో 50 వేల రూపాయలతో పాఠశాలను నూతనంగా సుందరికరించాడు. అనంతరం ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ తమ పాఠశాల ప్రైవేట్ పాఠశాలలను తల దన్నే రీతిలో నాణ్యమైన విద్యను అందించడం మా కర్యవ్యం అని, తన సహచర ఉపాధ్యాయుడు ప్రదీప్ కుమార్ మరియు అంగన్వాడీ టీచర్ అనసూయ గార్ల సహకారం తో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..







ఈరోజు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %ూ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవ పెద్దలు శ్రీ పైడకుల అశోకన్నా గార్ల సూచనల మేరకు కమలాపురం గ్రామానికి చెందిన వట్టే కృష్ణ రెడ్డి %ూ%రమాదేవి ల కుమార్తె రీఛా రెడ్డి గారి వివహం హన్మకొండ లోని ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్లో జరుగగా ఆ యొక్క కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... ములుగు జిల్లా కేంద్రం లోని లీలా గార్డెన్ లో చీడెం మోహన్ రావ్ గారి కుమారుడి వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో....జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, హ్యూమన్ రైట్స్ %ూ% ఆర్టిఐ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి,జిల్లా ప్రచార కార్యదర్శి %ూ% సింగల్ విండో డైరెక్టర్ కోడం బాలకృష్ణ,జిల్లా సెక్రటరీ లు మాసిరెడ్డి వెంకట్ రెడ్డి, తుడి భగవాన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి తుమ్మూరి రాంరెడ్డి,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ,గంగినేని శేషగిరి, తదితరులు పాల్గొన్నారు...

# మాజీ సీఎం కెసిఆర్ ని కలసిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సత్యమేవ జయతే -గజ్వేల్** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ను సంగారెడ్డి బీఆర్ఎస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు...
మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి నేతృత్వంలో ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు వెళ్లి కలిశారు...
రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం అని పార్టీ కోసం అందరు కృషి చేయాలని మాజీ సీఎం కెసిఆర్ సూచించారు. ..రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రజలకు చేరవేయాలి , రాష్ట్రంలో ఒక్క పథకం కూడా సరిగా అమలు కావడం లేదు. .. నేను కొడితే మామూలుగా ఉండదు. .. గట్టిగ కొట్టడం నా అలవాటు...మామూలుగా కాదు గట్టిగా కొడుతా...అని కెసిఆర్ వ్యాఖ్యనించారు...కెసిఆర్ గారిని కలసిన వారిలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, టీఎన్జీవోఎస్ మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లత విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నక్క మంజులత నాగరాజ్ గౌడ్, రామప్ప, లావణ్య ప్రభూ గౌడ్, విష్ణువర్ధన్, పవన్, శ్రవంతి విఠల్, శ్రీకాంత్, లక్ష్మణ్, అశ్విన్, విఠల్, నాయకులు మల్లేశం తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తమ ఉపాధ్యాయుడు జీవితాంతం గుర్తుండి పోతాడు



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** నర్సాపూర్ మండలం ఆవంచ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విస్లావత్ ధన్ సింగ్ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తారా సింగ్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేదని తెలిపారు. పి ఆర్ టి యు మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్ మాట్లాడుతూ దన్ సింగ్ సేవలు మర్చిపోలేనివి, అంకితభావంతో పని చేసిన అతను అందరికీ ఆదర్శప్రాయుడు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, కాజా అలీ ఖాన్, పి ఆర్ టి యు మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి భీమ్లా కార్యవర్గ సభ్యులు భీమ్లా ఇంతియాజ్ ,వీరేశం, గణేష్ జోత్స్న, లయ మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

## కేంద్రమంత్రి బండి సంజయ్ వాక్యాలు విభజించు పాలించు. అనే పదానికి నిదర్శనం

### ఇది ముమ్మాటికి ఆర్ఎస్ఎస్ బిజెపి దళితులపై కుట్ర..






**సత్యమేవ జయతే పుల్కల్**సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం:ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని పుల్కల్ మండల దళిత సంఘాలు భగ్గుమన్నాయి ఈరోజు సంగారెడ్డి జిల్లా పోల్కల్ మండలం బస్వాపూర్ మోడల్ స్కూల్ చౌరస్తా వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఇది కేవలం బండి సంజయ్ వాక్యాలకే పరిమితం కాలేదని దీని వెనుక ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్ర దాగి ఉందని ఇది ప్రజాస్వామ్యం మీద జరుగుతున్న దాడి అని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేధావులు అందరూ కలిసి ఆర్ఎస్ఎస్ బిజెపి పైన పోరాటం చేయవలసిన అవసరం ఉందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పుల్కల్ దళిత సంఘ నాయకులు మేతరి పోచయ్య మధుసూదన్ రాజు కరుణాకర్ రవి కుమార్ గిరి ప్రసాద్ ప్రకాష్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఇతర మంత్రులతో పాటు పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్** హైదరాబాద్ పట్టణంలోని గోషామహల్ నియోజకవర్గంలో శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం వందేళ్ళ చరిత్రను తిరగరాస్తు పేదల పెద్దాసుపత్రి నయా ఉస్మానియా దవాకాణను గోషామహల్ లో 26 ఎకరాల విస్తీర్ణంలో,2000 పడకల సామర్థ్యంతో, అత్యాధునిక వైద్య సాంకేతికతో, కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే కొత్త ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు మన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు సహచర ఎమ్మెల్యేల బృందం తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేనారాయణఖేడ్** శంకరంపేట్ (ఏ) మండలం జుక్కల్ గ్రామానికి చెందిన అవుసుల కృష్ణమూర్తి చారి కూతురి వివాహం కొప్పల్ శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో జరగగా స్వామివారిని దర్శనం చేసుకొని ఆ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ వైస్ ఎంపీపీ రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సురేష్ గౌడ్,భుత్కూరి సుభాష్, లోక కిషన్, సంగ్రామ్,ర్యాకల శ్రీనివాస్, చంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలను తమ సొంత పిల్లలుగా ఆదరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**సిజినల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**





**సత్యమేవ జయతే జనవరి 31: మెదక్** క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం బ్యాతోల్ గ్రామపంచాయతీలోని శుక్రవారం అంగన్వాడి కేంద్రం ప్రాథమిక పాఠశాల గ్రామ పరిసరాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ. జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు పనితీరు ఆదర్శం అని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భి ణీలు, బాలింతలు, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా చూడాలని అన్నారు. పిల్లలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి వారికి అందిస్తున్న పౌష్టికాహారం ఆహారం వివరాలను తెలుసుకొని, చిన్నపిల్లలకు జిల్లా కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించి పిల్లలతో కలిసి ఆహారాన్ని తీసుకున్నారు. అంగన్వాడీ లోని పిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యాభోదనలు, రైమ్స్ కలెక్టర్ ఆలకించారు. ఈ సందర్భంగా పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్వయంగా పాఠాలు బోధించి విద్యార్థిని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాల పరిసర ప్రాంతాలను కలియ తిరిగి డ్రింకింగ్ వాటర్, కిచెన్ షెడ్, ఇతర సౌకర్యాలను పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. గ్రామంలో పారిశు ద్ధ్య పనుల పరిశీలనలో, పారిశుద్ధ్య పనులకు సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు సూచించడం జరుగుతుందన్నారు. హకేకాలువల్లో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలి,, తీసిన చెత్తను డంపింగ్‌యార్డ్‌కు తరలించాలి, దోమల వ్యాప్తిని నివారించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవాలి. హకేలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది గడిచినా పెన్షన్ పెంచలేదు.. సీఎం హామీపై పింఛన్ దారుల ఆగ్రహం



సత్యమేవ జయతే - రంగారెడ్డి జిల్లా షాబాద్ : ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల్లో భాగంగా ఆసరా పింఛన్లను రూ.4వేలకు పెంచుతామని ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో లబ్ధిదారుల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం అరకొర పింఛన్లు అందజేశారు. అప్పట్లో వృద్దులు పింఛన్ల కోసం ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్న పింఛన్లు మంజూరు అయ్యేవి కాదు. ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగిన పింఛన్లు రాకపోయేవి. స్వరాష్ట్రంలో కేసీఆర్ హయంలో ఆసరా పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లు మంజూరు చేశారు. రంగారెడ్డి జిల్లాలో సుమారు 2లక్షలకు పైగా లబ్ధిదారులకు ప్రతినెల పింఛన్‌లు అందించారు. అప్పట్లో రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.1000కి పెంచారు. రెండో విడత అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం రూ.1000 ఉన్న పింఛన్‌ను రూ.2వేలకు పెంచి వృద్దులకు కేసీఆర్ అండగా నిలిచారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన పింఛన్లే ఇస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రూ.4వేలు అందించడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏడాదిగా ఎదురుచూపు..!

రంగారెడ్డిజిల్లా వ్యాప్తంగా ఏడాదిగా పింఛన్ల పెంపు కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలోని చేవెళ్ల, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, మహేశ్వరం, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నియోజకవర్గాల పరిధిలోని 25 మండలాల్లోని గ్రామాల్లో మొత్తం 2.08లక్షల మంది ఆసరా పింఛన్ లబ్ధిదారులున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆసరా పింఛన్లతో అభాగ్యులకు చేయూత అందించింది. వృద్ధులు, వితంతువులు, గీత, చేనేత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు నెలకు రూ.2016, దివ్యాంగులకు రూ.4016ను పంపిణీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేస్తే ఆసరా పింఛన్‌దారులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ ఏడాది సంక్రాంతి పండుగకైనా పింఛన్ల పెరుగుదల ప్రకటన వస్తుందని ఆశించినా లబ్ధిదారులకు నిరాశే మిగిలింది.

**మాట నిలబెట్టుకోవాలంటున్న లబ్ధిదారులు**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు రెట్టింపు చేసి మాట నిలబెట్టుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లు పెంచుతామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏడాది గడిచినా ఇప్పటివరకు పెంచలేదని వాపోతున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఇచ్చిన రూ.2వేల పింఛన్లే ఇస్తున్నారని చెబుతున్నారు. రూ.2016 ఉన్న పింఛన్ రూ.4016 వెంటనే అందించి మాట నిలబెట్టుకోవాలని కోరుతున్నారు.

## టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ కు శుభాకాంక్షలు





**సత్యమేవ జయతే -సంగారెడ్డి** జిల్లా పరిశ్రమ శాఖలో తన మాతృ సంస్థలో విధులు చేపట్టిన టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు జావిద్ అలీ ను సంఘ సభ్యులు కలుసుకుని హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా టీఎన్జీవోఎస్ సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో సంఘ కార్యదర్శి రవి, అసోసియేట్ అధ్యక్షులు కెసిని శ్రీకాంత్, వెంకట్ రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశం, కార్యదర్శి యాదవ్ రెడ్డి, అలాగే సంఘ సభ్యులు శివరాజ్, వేణు, విజయ్ తదితరులు పాల్గొని, జావిద్ అలీ గారికి అభినందనలు తెలియజేశారు. సభ్యులు మాట్లాడుతూ, జావిద్ అలీ గారి నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అలాగే, పరిశ్రమ శాఖలో ఆయన సేవలు మరింత అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జావిద్ అలీ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో శుభాకాంక్షలు తెలియజేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తాను ఎప్పుడూ తోడుగా ఉంటానని, ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి కొనసాగిస్తానని అన్నారు.


## నేను కొడితే మామూలుగా ఉండదు..! కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు..!



**సత్యమేవ జయతే - గజ్వేల్** గజ్వేల్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం తన అలవాటన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు.

కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మందిదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏమున్నాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటున్నారన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు.

## నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నాగల్గిద్ద** కల్హేర్ మండలం ఖానాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ అంజయ్య సాగర్ మనవరాలు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు రిటైర్డ్ రికార్డ్ అసిస్టెంట్ సాయిలు సాగర్, నాయకులు సంగయ్య, మోహన్, శ్రీనివాస్ సాగర్ తదితరులు ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేసిన- దుబ్బాక మండల పార్టీ నాయకులు



**సత్యమేవ జయతే దుబ్బాక** సిఎం రిలీఫ్ ఫండ్ నిరూపేదలకువరం లాంటిదని దుబ్బాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగరి రవి అన్నారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు దుబ్బాక మండలం పద్మనాభునిపల్లి గ్రామానికి చెందిన యాదయ్యకు 60.000/- రూపాయల చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కడుదూరి నరేందర్ రెడ్డి. పోతారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గడిల జనార్ధన్ రెడ్డి. ధనుంజయ్. సంపతి రాజేందర్. ప్రవీణ్ కుమార్. ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలిపిన ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజానీకం



**సత్యమేవ జయతే- ఏటూరు నాగారం** ఏటూరునాగారంలో మండల కేంద్రంలో ముక్కెర లాలయ్య ఇంటి నుండి గోదావరి కరకట్ట వరకు సీ.సి రోడ్డు మరియు సైడ్ డ్రైనేజి నిర్మాణం కోసం రెండు కోట్ల 70 లక్షల రూపాయలు మంత్రి సీతక్క మంజూరు చేశారు. అందుకు గాను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు శిశు సంక్షేమ శాఖ ఆర్డబ్ల్యూఎఫ్ రూరల్ డెవలప్మెంట్ మంత్రివర్యులు సీతక్క ఏటూరు నాగారం ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల కేంద్రంలోని రెండు కోట్ల 70 లక్షల రూపాయల రోడ్డును ఏటూరునాగారం మండలం పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గారు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ గారు సూచన ప్రకారం పి ఆర్ డి ఈ నరేశ్ గారితో సిసి రోడ్డును పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు ఎండి రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కట్కూరి రాధిక, మాజీ సర్పంచ్ %c% మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెల వినయ్, మాజీ ఉప సర్పంచ్ కద్దు అరుణ, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, శివాలయం ఆలయ చైర్మన్ మాదుగురి ప్రసాద్, గంపల శివకుమార్, కందుకూరి రతన్, తూర్పాటి కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ కొప్పుల శ్రీనివాస్, టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈరవేణి రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మెదక్ జిల్లా మున్సిపల్ చైర్మన్ లను సన్మానించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** తెలంగాణ భవన్ లో మున్సిపల్ చైర్మన్ లకు ఆత్మీయ సత్కారం చేసిన గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు చేతుల మీదుగా నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ గారికి ఘన సన్మానం చేయడం జరిగింది మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ గారు మరియు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి గారు మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్ గారు వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ రవీందర్ గౌడ్ గారు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామాజిక సేవలో పేరుపొందిన ప్రఖ్యాత స్వచ్ఛంద సంస్థ 'దేశ్‌పాండే ఫౌండేషన్'






### రాష్ట్ర ముఖ్యమంరెడ్డి ఎ. రేవంత్ రెడ్డి

**సత్యమేవ జయతే- హైదరాబాద్** తెలంగాణలో సేవలను విస్తరించడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చెప్పారు. దేశ్‌పాండే ఫౌండేషన్ సభ్యులు ముఖ్యమంత్రి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, సేవా కార్యక్రమాల విస్తృతిపై చర్చించారు.

- రాష్ట్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల నిర్వహణలో దేశ్‌పాండే ఫౌండేషన్ పాలుపంచుకుంటే సముచితంగా ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సూచించారు. అలాగే, మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను దత్తత తీసుకోవాలని కోరారు. సీఎం గారి సూచనలను దేశ్‌పాండే ఫౌండేషన్ వారు అంగీకరించారు.

- ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి గారు, దేశ్‌పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు గురురాజ్ దేశ్‌పాండే గారు, జయశ్రీ దేశ్‌పాండే గారు, దేశ్‌పాండే స్టార్టప్స్ రాజు రెడ్డి గారు, ప్రతినిధి జి.అనిల్ గారు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

- దేశ్‌పాండే ఫౌండేషన్ అమెరికాతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక, ఆర్థిక పరిస్థితుల మార్పు కోసం పని చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇవ్వడం, విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## పదకొండేండ్లుగా నిర్మాణంలోనే వెంకటేశ్వరస్వామి ఆలయం..

**సంత్యమేవ జయతే - రంగారెడ్డి**
రంగారెడ్డి : సొంత ఊరికి ఏదైనా చేయాలనుకున్న ఆ వ్యక్తికి ఆలోచన వచ్చిందే అదునుగా తనకున్న వ్యవసాయ భూమిలో 20గుంటల భూమి ఆలయ నిర్మాణంకోసం కేటాయించాడు. తన శక్తి మేరకు సొంత డబ్బులను వెచ్చించి వెంకటేశ్వరస్వామి, అలివేముమంగ పద్మావతి అమ్మవార్ల ఆలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు అవసరమవుతుండడంతో తన వద్ద ఉన్న డబ్బులు చాలక ఆర్థిక భారాన్ని భరించలేక దేవాదాయశాఖలో విలీనం చేశారు. ప్రారంభంలో కొంతమేర పనులు చేసినప్పటికీ.. దేవాదాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటికీ ఆలయ నిర్మాణం పూర్తికాలేదు. గత 11 ఏండ్లుగా నిర్మాణంలోనే ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనం.
రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం బొదునంపల్లి గ్రామానికి చెందిన హరీశ్వర్‌రెడ్డి తన సొంత ఊరికి ఏదైనా చేయలన్న ఉద్దేశంతో తనకున్న వ్యవసాయ భూమిలో 20 గుంటల భూమిని వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణంకోసం కేటాయించుకున్నారు. తన సొంత డబ్బులతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతుండడంతో ఆర్థిక భారంవల్ల దేవాదాయశాఖలో విలీనం చేశాడని గ్రామస్తులు చెబుతున్నారు.




**చలనంలేని దేవాదాయశాఖ**
బొదునంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులు 11ఏళ్లుగా సాగుతున్నాయంటే దేవాదాయఖ అధికారుల పనితీరును అర్థం చేసుకోవచ్చని గ్రామస్తులు వాపోతున్నారు. పల్లెల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు మన సంస్కృతీ సాంప్రాయాలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న ఉద్దేశ్యంతో వ్యవహరించే దేవాదాయశాఖ అంటిముట్టనట్లు వ్యవహరిస్తుండడంతో పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ అధికారులు స్పందించి ఆలయ నిర్మాణంలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**దాతలైనా స్పందించాలి..**
దేవాదాయశాఖ అధికారులు పనులను నత్తనడకన చేస్తుండడంతో నిర్మిణం ముందుకు సాగడంలేదని గ్రామానికి చెందిన హరికుమార్ అన్నారు. అనుకున్న బడ్జెట్ కంటే అధికమొత్తం డబ్బులు అవసరమవుతుండడంతో పనులు ముందుకు సాగడంలేదని చెప్పారు. దాతలు ముందుకొచ్చి ఆలయానికి అండగా నిలిచి నిర్మాణాన్ని పూర్తి చేసేలా కృషి చేస్తే బాగుంటుందన్నారు. అటు అధికారులైనా, ఇటు దాతలైనా ఎవరైనా స్పందించి త్వరలో ప్రారంభించేందుకు కృషి చేయాలని చెప్పారు.

**పదకొండేళ్లుగా ఎదురుచూస్తున్నాం..**
వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణంకోసం గత పదకొండేళ్లుగా ఎదురుచూస్తున్నామని బొందుపల్లికి చెందిన పాండు అన్నారు. పలుమార్లు దేవాదాయశాఖ అధికారులవద్దకు వెల్లినప్పుడు సమాధానం బాగానే వస్తున్నా పనుల్లో వేగం మాత్రం లేదని చెప్పారు. దీంతో ఇప్పటి వరకు ఇంకా మరో 20 శాతం పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులందరు తలోచేయి వేసి మిగిలిన పనులు పూర్తి చేస్తే బాగుంటుందని వెల్లడించారు.

## గోషామహల్‌లో కొత్త ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ




**సత్యమేవ జయతే –హైదరాబాద్** గోషామహల్‌లో కొత్త ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుక్రవారం ఉదయం శంకుస్థాపన చేశారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు మాట్లాడారు.

మంత్రిగారి స్పీచ్ పాయింట్స్:
ఒదేండ్లుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఘన చరిత్ర ఉస్మానియా హాస్పిటల్ సొంతం
వైద్య విద్యకు కూడా ఉస్మానియా ఓ బ్రాండ్
ఉస్మానియా డాక్టర్లు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.
అటువంటి ఓ గొప్ప సంస్థకు వేదికైన పురాతన భవనం శిథిలావస్థకు చేరింది.
ఆ భవనంలో వైద్య సేవలు అందించలేని పరిస్థితులు ఏర్పడ్డాయి.
ఈ నేపథ్యంలో దశాబ్దాలుగా కొత్త ఉస్మానియా హాస్పిటల్ కోసం డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షించారు.
ఆ ఆకాంక్షలను నిజం చేస్తూ ఈరోజు నూతన ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణం కోసం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారితో కలిసి శంకుస్థాపన చేసుకున్నాం.

అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యాధునిక టెక్నాలజీతో కొత్త ఉస్మానియా హాస్పిటల్‌ను రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నాం.
రాబోయే వంద ఏండ్లు ప్రజలు గుర్తుంచుకునే ఈ వేడుకలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది.లి
చర్లపల్లికో, మరో ప్రాంతానికో హాస్పిటల్‌ను తీసుకెళ్లాలని కొంత మంది ప్రపోజల్స్ పెట్టారు, కానీ 1919 నుంచి వందేండ్లకుపైగా ఇక్కడి ప్రజలకు ఉస్మానియాతో అనుబంధం ఉంది.
అందుకే ఈ ప్రాంతంలోనే హాస్పిటల్ పెట్టాలని సీఎం గారు నిర్ణయించారు.
ఈ ప్రాంత ప్రజలకు ఉస్మానియా ఆస్పత్రితో ఉన్న అనుబంధాన్ని దృష్టిలో పెట్టుకుని.. ఉస్మానియాకు దగ్గరగా ఉన్న గోషామహల్ స్థలాన్ని హాస్పిటల్ నిర్మాణం కోసం ముఖ్యమంత్రిగారు ఎంపిక చేశారు.
ఇక్కడ పోలీస్ శాఖకు ఇంకా 11 ఎకరాలకుపైగా స్థలం ఉంటుంది. హాస్పిటల్ కోసం స్థలం ఇచ్చిన పోలీస్ శాఖకు, గోషామహల్ ప్రజలకు నా అభినందనలు.
26 ఎకరాల 30 గుంటల విశాలమైన ప్రాంగణంలో, 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉస్మానియా కొత్త హాస్పిటల్‌ను నిర్మిస్తున్నాం. ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో 1168 బెడ్ల ఉన్నాయి.
కొత్త ఉస్మానియాలో 2 వేల బెడ్లు అందుబాటులో ఉంటాయి.
ఇందులో 500 బెడ్ల కెపాసిటీతో ఐసీయూ వస్తుంది.

ప్రస్తుత ఉస్మానియాలో 22 డిపార్ట్‌మెంట్లు ఉండగా, కొత్త హాస్పిటల్‌లో అదనంగా మరో 8 డిపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేస్తున్నాం. ఉస్మానియాకు వచ్చిన పేషెంట్‌కు అన్నిరకాల వైద్య సేవలు అందిస్తాం. ఇక్కడికి వచ్చిన పేషెంట్‌ను ఇంకో దగ్గరికి పంపించే పరిస్థితి ఉండదు. సుమారు 41 ఆపరేషన్ థియేటర్లు నయా ఉస్మానియాలో అందుబాటులోకి తీసుకొస్తున్నాం.
హాస్పిటల్ ప్రాంగణంలోనే డెంటల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కాలేజీలు ఉంటాయి.
విద్యార్థులకు మరియు ఫాకల్టీకి అధునాతన వసతులతో కూడిన హాస్టల్ సదుపాయం, 750 సీట్ల కెపాసిటీతో ఆడిటోరియం, క్రీడా ప్రాంగణాలు ఉంటాయి.
పేషెంట్ల అటెండర్ల కోసం ధర్మశాల నిర్మిస్తున్నాం.
హాస్పిటల్ వాతావరణం ఆహ్లాదకరంగా ఉండేలా ల్యాండ్‌స్కేప్ గార్డెన్ ఏర్పాటు చేస్తున్నాం.
స్థానికులకు ఇబ్బంది కలగకుండా హాస్పిటల్‌కు నలువైపులా విశాలమైన రోడ్లు, సుమారు 3 వేల వాహనాలు ఒకేసారి పార్కింగ్ చేసుకునేలా అండర్‌గ్రౌండ్ పార్కింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నాం.
అలాగే, స్కైవాక్ నిర్మాణం చేపడుతున్నాం.
గోషామహల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది.
ఫైర్ స్టేషన్, విద్యుత్ సబ్‌స్టేషన్, పోలీస్ అవుట్ పోస్ట్ వంటివి కూడా హాస్పిటల్ ప్రాంగణంలో ఉంటాయి.
సుమారు రూ.2700 కోట్లతో నిర్మించే, ఈ కొత్త ఆస్పత్రిని రెండేండ్లలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తాం. హాస్పిటల్ ప్రారంభమయ్యాక, స్థానికుల వ్యాపారాలు పెరుగుతాయి.

## అలంపూర్ ఎంఎల్ఏ విజయుడు గారి ఆధ్వర్యంలో డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గారిని కలిసిన చైర్ పర్సన్ లు



**సత్యమేవ జయతే – ఆలంపూర్** ఈరోజు హైదరబాద్ లోని తెలంగాణ భవన్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్ పర్సన్ల సన్మాన కార్యక్రమం అనంతరం అలంపూర్ ఎంఎల్ఏ విజయుడు గారి ఆధ్వర్యంలో అలంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ వెంకటేష్ గారు, అయిజ మున్సిపల్ చైర్ పర్సన్ చిన్న దేవన్న గారు, వడ్డేపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కరుణ సూరి గారు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది, వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా, మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు. విద్యార్థులకు బోధనస్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు.


## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాలు సిద్ధం చేసే గది, వండే విధానాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారో ఆరా తీశారు. కూరగాయలు పప్పు, కోడిగుడ్లు సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. ఈ రోజు ఎందరు విద్యార్థులు, టీచర్లు హాజరయ్యారో ఆరా తీయగా, మొత్తం 84 మంది విద్యార్థులు, అందరూ టీచర్లు వచ్చారని కలెక్టర్ దృష్టికి ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ తీసుకెళ్లారు. విద్యార్థులకు బోధనస్కూల్ లోని 6వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు గదులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా 10 వ తరగతి లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయాలజీ పాఠాలు బోధించారు.

## త్యాగాల తల్లి మాత రమభాయ్ 127 వ జయంతి ఉత్సవాలు



**సత్యమేవ జయతే – హైదరాబాద్** హైదరాబాద్ పంజాగుట్ట అంబేద్కర్ స్ట్యాట్యూ కమిటీ వారి ఆధ్వర్యంలో 07 ఫిబ్రవరి 2025 శుక్రవారం రోజున పంజాగుట్ట బాబాసాహెబ్ డా. బి. ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిర్వహించనున్న కార్యక్రమానికి గౌరవనీయులు శ్రీ గడ్డం వివేక్ గారిని (చెన్నూరు ఎమ్మెల్యే) కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన కమిటీ సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్ మరియు యం నందేవ్ .

సత్యమేవ జయతే
శనివారం 01 ఫిబ్రవరి 2025

## రాబోయే స్థానిక ఎన్నికలలో పోటీకి తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ సమరానికి సిద్ధం..

### -టిక్కెట్లు కేటాయింపులో యువతకు అధిక ప్రాధాన్యత.

### కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి లను ఓడించే లక్ష్యంగా పోటీ చేస్తున్నాం

### -తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్

**చిన్నశంకరంపేట:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని, రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ వెల్లడించారు. గురువారం ఇది నేను చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట లో నిర్వహించిన సదస్సుకు దాసరి శ్యామ్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత రాజకీయాల్లోనికి వస్తేనే అవినీతి లేని ప్రభుత్వము సాధ్యమవుతుందని, స్థానిక సంస్థల టికెట్ కేటాయింపులో యువతకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తమ పార్టీ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలకు అలాగే 5,817 ఎంపీటీసీ లకు 539 జడ్పిటిసి స్థానాలకును దీటుగా పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసి 2028వ సంవత్సరంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోనికి రావడమే మా ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని ఆయన తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే జిల్లా స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి, తమ పార్టీ ఆశయాలను లక్షణాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నాము ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని అవినీతి కుంభకోణంలో ముంచిన బిఆర్ఎస్ పార్టీని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడించడమే మా పార్టీ లక్ష్మని గర్వంగా తేల్చి చెప్పారు .సామాజిక తెలంగాణ సాధించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వై .తామస్ కర్ణాకర్, ఉదయ్ కుమార్, శ్యామ్, ఇమాన్యుల్, ప్రసంగి, జి. సామ్యూల్, సత్యం, సామెల్ రాజ్, దేవయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమిస్తున్నానని వెంటపడి.. పెండ్లి పేరుతో కడుపు చేసి.. మోసం చేసిన యువకుడు



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ప్రేమిస్తున్నానని నమ్మించి ఓ అమ్మాయిని నిలువునా ముంచాడో మోసగాడు.. పెండ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి కోరిక తీర్చుకోవడమే కాకుండా.. కడుపు వస్తే సీక్రెట్‌గా అబార్షన్ చేయించాడు. చివరకు ఆమె మీద మోజు తీరిపోయాక.. వేరే యువతితో పెండ్లికి సిద్ధమయ్యాడు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు.. పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌కు చెందిన ఓ యువతి (21) బేగంపేటలోని ఓ ప్రైవేటు సంస్థలో టెలీకాలర్‌గా పనిచేస్తుంది. ఆమెను ప్రేమిస్తున్నానని వరంగల్ జిల్లా శివనగర్‌కు చెందిన ముల్లా సాయితేజ (26) కొంతకాలం వెంటపడ్డాడు. దీంతో సదరు యువతి అతని ప్రేమను అంగీకరించింది. ఇద్దరూ ప్రేమలో మునిగితేలుతున్న సమయంలోనే కొన్నాళ్లు సహజీవనం కూడా చేశారు. పెండ్లి చేసుకుంటానని మాట ఇవ్వడంతో అతనికి మొత్తం సమర్పించుకుంది. ఈ క్రమంలోనే సదరు యువతి గర్భం దాల్చింది. ఈ విషయం తెలియగానే యువతిని సనత్‌నగర్‌లోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లి అబార్షన్ చేయించాడు.ఇదిలా ఉండగా.. సాయితేజకు తల్లిదండ్రులు వేరే సంబంధం చూశారు. దీంతో తల్లిదండ్రులు చూసిన అమ్మాయినే పెండ్లి చేసుకుంటానని ఈ నెల 2వ తేదీన సదరు యువతికి చెప్పి వెళ్లిపోయాడు. దీంతో సదరు యువతి షాకయ్యింది. ఆ తర్వాత తేరుకుని ఎన్నిసార్లు కాల్ చేసినా సాయితేజ స్పందించలేదు. దీంతో మోసపోయానని గ్రహించిన యువతి పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసు

## ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి భూసేకరణ గుర్తింపు ప్రక్రియ పూర్తి.. 325 అభ్యంతరాలు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ గుర్తింపు ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే భూసేకరణ ప్రక్రియకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలపై విచారణ చేస్తున్నారు. ప్యారడైజ్ నుంచి తూంకుంట ఔటర్ రింగు రోడ్డు వరకు 18 కిలో మీటర్ల మేరకు నిర్మించినున్న ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు సంబంధించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో భూ సేకరణ గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే పూర్తి చేశారు. అనంతరం అభ్యంతరాల స్వీకరణకు నోటిఫికేషన్ జారీ చేయగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు సంబంధించి 325 అభ్యంతరాలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి వచ్చిన 40 అభ్యంతరాలపై నోటీసులు జారీ చేసి విచారణ జరిపారు. మిగిలిన 285 మంది అభ్యంతరాలు తెలిపిన వారికి నోటీసులు ఇచ్చి విచారించేందుకు హెచ్ఎండీఏ అధికారుల నుంచి అనుమతి రావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు వచ్చిన అభ్యంతరాల విచారణపై హెచ్ఎండీఏ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో వాటిని పరిష్కరించేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంటుందని అధికారుల ద్వారా తెలిసింది.

హెచ్ఎండీఏకు నివేదిక

ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో భాగంగా కోల్పోతున్న 348 నిర్మాణాలు.. 1,12,033 చదరపు అడుగుల ఖాళీ స్థలాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సర్వే డిపార్ట్‌మెంట్ శాఖ గుర్తించింది. అయితే 348 నిర్మాణాల యజమానుల, 1,12,033 చదరపు అడుగుల స్థలాలకు చెందిన యజమానుల జాబితాను సిద్ధం చేసి.. ఆ నివేదికను మేడ్చల్ జిల్లా అధికారులు హెచ్ఎండీఏకు అందజేశారు. హెచ్ఎండీఏ ముందుగా వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి అ తర్వాత ఆస్తుల, స్థలాలకు ఆస్తి నష్ట పరిహారం చెల్లింపుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియపై గత నవంబర్ 17న నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే హైదరాబాద్ జిల్లా పరిధిలో భూ సేకరణ గుర్తింపు పక్రియలో అనేక అభ్యంతరాలు వచ్చాయి. ఎలివేటెడ్ కారిడార్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి వస్తున్న సాంకేతిక సమస్యలు అధిగమించేది ఎప్పుడు బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యేది ఎప్పుడు అని ప్రజల నుంచి అనేక ప్రశ్నలు వస్తున్నాయి.

# శతాబ్ద కాలపు చరిత.. రాబోయే వందేళ్ల పాటు సేవలు అందించబోయే ఉస్మానియా జనరల్ ఆసుపత్రి నూతన నిర్మాణ మహోజ్వల ఘట్టానికి అడుగుపడింది.










-ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

- ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన తెలంగాణ



### రాష్ట్ర సీఎం మరియు మంత్రులు

**సత్యమేవ జయతే -హైదరాబాద్** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు దామోదర రాజనర్సింహ గారు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారు, సలహాదారులు కే.కేశవరావు గారు, వేం నరేందర్ రెడ్డి గార్లతో కలిసి గోషామహల్ స్టేడియం ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్చారణల కొత్త భవనాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

◆ సందడిగా సాగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైద్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అఫ్జల్‌గంజ్‌లోని ప్రస్తుత ఆసుపత్రిని మరింత ఆధునిక సౌకర్యాలతో వచ్చే వందేళ్లకు సరిపడా మౌలిక సదుపాయాలతో కొత్త ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన జరగడం పట్ల వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు.

◆ మొత్తంగా 26 ఎకరాల ప్రాంగణంలో 32 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం మేరకు భవన నిర్మాణాలు చేపట్టనుండగా, ఈ ఆసుపత్రిలో 2 వేల పడకలతో 29 మేజర్, 12 మైనర్ ఆపరేషన్ థియేటర్స్ వంటి సర్వ హంగులను సమకూర్చనున్నారు.

◆ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత ముఖ్యమంత్రి గారు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వైద్యులతో కలిసి ఆసుపత్రి నమూనాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు.

◆ ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ గారితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధరణిలో సాంకేతిక సమస్యలతో ఇక్కట్లు

ధరణిలో సాంకేతిక సమస్యలతో ఇక్కట్లు
సత్యమేవ జయతే - జగిత్యాల

జగిత్యాల : ధరణి పోర్టల్‌లో పలు సాంకేతిక సమస్యలతో రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, ఇతర లావాదేవీలు ఆలస్యం అవుతున్నాయి. స్లాట్ బుక్ కావడంలో సైతం జాప్యం ఏర్పడుతోంది. డిజిటల్లీ నాట్ సైన్డ్, సర్వే నంబరు సరిగా లేదని అంటూ వివిధ కారణాలు చూపుతూ సర్వర్ మొరాయిస్తోంది. ధరణి పోర్టల్ టెర్రాసిస్ నుంచి నేషనల్ ఇన్ఫర్మెటిక్స్ సెంటర్ చేతుల్లోకి వెళ్లినా తిప్పలు తప్పడం లేదు. జిల్లాలో మ్యుటేషన్, నాలా, జీపీఏ, పీవోబీ, కోర్టు కేసులు, పాస్ బుక్ డేటా కరెక్షన్ తదితర దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం ధరణి పోర్టల్ మాడ్యూల్స్‌లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ పరిష్కారం కావడం లేదు. దీంతో బాధితులు తహసీల్దార్, ఆర్‌డీఓ, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఖాతా, సర్వే నంబర్లు మిస్సింగ్, తప్పులు, పట్టాదారు పేర్లు, ఫొటోల్లో తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, పట్టా, అసైన్డ్ భూములు ప్రభుత్వ భూములుగా నమోదు వంటి తప్పులు పరిష్కారం కావడం లేదని దరఖాస్తుదారులు అంటున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ భూములకు డిమాండ్ వచ్చింది. ఈ క్రమంలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తమ భూ సమస్యలు కొలిక్కి రాకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మీ సేవలో ఫీజులు చెల్లించి దరఖాస్తు చేసుకున్నా రెవెన్యూ అధికారులు సరైన ధ్రువీకరణ పత్రాలు లేనివి రిజెక్ట్ చేస్తున్నారు. ఈ విషయమై ఆయా తహసీల్దార్ కార్యాలయాల్లో సంప్రదించగా అధికారుల నుంచి సరైన సమాధానమే ఉండడం లేదని రైతులు వాపోతున్నారు.

నెలల తరబడి కార్యాలయాల్లోనే..

ధరణి పోర్టల్‌ను గత ప్రభుత్వం 2020 అక్టోబర్ 2న అమల్లోకి వచ్చింది. భూ సమస్యలు పారదర్శకంగా పరిష్కరించేందుకు జీఎల్ఎం పేరిట వెసులుబాటు కల్పించింది. రైతులు మీసేవ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్ లాగిన్‌కు వెళ్తుంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆయా తహసీల్దార్లకు కలెక్టర్ చేరవేస్తారు. నిబంధనల ప్రకారం దరఖాస్తులు వచ్చిన నాలుగు రోజుల్లోనే పరిష్కరించాలి. అభ్యంతరాలు ఉంటే వాటిని నమోదు చేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఏ దశలో ఉందనే విషయాన్ని సంబంధిత దరఖాస్తుదారుడికి తెలపాల్సి ఉంటుంది. కానీ ఈ నెల 25వ తేదీ నాటికి జిల్లా వ్యాప్తంగా 1,125 ధరణి దరఖాస్తులు



పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు తమ భూ సమస్యలను ధరణి వెబ్‌సైట్ ద్వారా కలెక్టర్లకు విన్నవించేందుకు వెబ్‌సైట్ జీఎల్ఎం, టీం-33 మాడ్యుల్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ ఆప్షన్ల ద్వారా వేల మంది రైతులు తమ భూ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో పరిశీలించి సర్వే నంబర్‌పై మోఖా పంచనామా నిర్వహించి తుది నివేదికను కలెక్టర్ కార్యాలయానికి పంపుతున్నారు. అక్కడకు చేరిన నివేదికలను వేగంగా పరిశీలించి డిజిటల్ సంతకాలు చేయాల్సి ఉండగా అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతుల దరఖాస్తులు నెలల తరబడి కార్యాలయాల్లోనే మూలుగుతున్నాయి.

భూమాతపై ఆశలు

ధరణి పోర్టల్‌లోని నిబంధనలతో రైతులు సమస్యల పరిష్కారానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన రేవంత్‌రెడ్డి సర్కార్ భూమాత పోర్టల్ తేవాలని యోచిస్తోంది. దీనికి సంబంధించిన నిబంధనలు ఇంకా ఖరారు కానప్పటికీ ఆయా మండలాల్లోని తహసీల్దార్లు మాత్రం త్వరలో భూమాత వస్తుందని, మీ సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం ఉందని చెబుతూ కార్యాలయాలకు వచ్చే రైతులను తిరిగి పంపిస్తున్నారు. భూ సమస్యలు పరిష్కారం కాక, పట్టదారు, పాసుపుస్తకాలు రాక రైతులు బ్యాంకు రుణాలు, రైతు బంధు, ఇతర ప్రయోజనాలు పొందక తీవ్రంగా నష్టపోయారు. దీంతో కాంగ్రెస్ సర్కార్ తీసుకొచ్చే భూ మాత కోసం రైతులు నిరీక్షిస్తున్నారు.

మొత్తం పెండింగ్ దరఖాస్తులు...1,125
తహసీల్దార్ లాగిన్‌లో...505
ఆర్డీవో లాగిన్‌లో...307
అదనపు కలెక్టర్ లాగిన్‌లో 119
కలెక్టర్ లాగిన్‌లో 194

# కొమరం భీమ ఆసిఫాబాద్ లో

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం?

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలుకు సర్కారు యోచన**

**- హాజరు శాతం పెరిగేందుకు అవకాశం**

**- విద్యార్థుల ఆకలి బాధలకు సెలవు.**

సత్యమేవ జయతే - కొమరం భీమ ఆసిఫాబాద్

కొమరం భీమ ఆసిఫాబాద్ : ప్రభుత్వ కళాశాలల్లో మధాహ్న భోజన పథకం అమలు చేయడం వల్ల విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దూర ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు ఉదయమే ఖాళీ కడుపులతో వస్తూ మధ్యాహ్నం వరకే నీరసిస్తున్నారు. చదువుపై ఏకాగ్రత నిలవక ఆకలితో ఇంటిబాట పడుతున్నారు. మధ్యాహ్న భోజనం అమలైతే విద్యార్థుల హాజరుశాతం పెరిగి మెరుగైన ఫలితాలు వస్తాయని ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వజూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వ యోచిస్తోంది. జిల్లాలో మొత్తం 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఇందులో 5వేలకు పేగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాల నుంచి మండలాల్లోని ప్రలుగ్రామాలు దాదాపు 12నుంచి 15కిలోమీటర్లు దూరం ఉన్నాయి. పరిసర గ్రామాల నుంచి సరైన రవాణా సదుపాయాలు లేక విద్యార్థులు సకాలంలో తరగతులకు హాజరు కావడంలేదు. పైగా ఇంటినుంచి బయల్దేరే సమయానికి భోజనం తయారు కాకపోవడం, బస్సులు అందవన్న కారణంగా చాలామంది విద్యార్థులు ఖాళీ కడుపుతోనే కళాశాలకు వస్తున్నారు. ఉదయం కశాళాలకు వచ్చిన అనేకమంది విద్యార్థులు మధ్యాహ్నం ఆకలికి తట్టుకోలేక ఇళ్లకు వెళ్తున్నట్లు అధ్యాపకులు చెబుతున్నారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ ఆకలికి తట్టుకోలేక మధ్యాహ్నం నుంచే ఇంటిముఖం పడుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉన్నతవిద్యాశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసే పనిలో పడింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి మధ్యాహ్నభోజన పథకం అమలుకు శ్రీకారం చుపుతారని అధికారులు వివరిస్తున్నారు.



- హాజరుశాతం పెరిగేందుకు వీలు..

మధ్యాహ్న భోజన పథకం అమలుతో ప్రధానంగా డ్రాపౌట్లు తగ్గిపోయి హాజరు శాతం పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేయకపోవడంతో నీరసంగా ఉంటూ తరగతుల్లో అధ్యాపకుల బోధనలు అర్థం కావడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. దీంతోపాటు ఇంటర్ ఉత్తీర్ణతశాతం కూడా తగ్గడానికి కారణం అవుతుందని అధికారులు చెబుతున్నారు. మధ్యాహ్నభోజనం అమలై క్రమం తప్పకుండా విద్యార్థులు తరగతులకు హాజరైతే ఇలాంటి సమస్య ఉండదని భావిస్తున్నారు.

- గతంలో ఇలా చేశారు..

పడిపోతున్న విద్యాప్రమాణాలను గుర్తించిన అధ్యాపకులు ఐదేళ్లక్రితం స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో వార్షిక పరీక్షలకు ముందు 2నెలల పాటు మధ్యాహ్న భోజనపథకాన్ని ప్రారంభించారు. దీంతో విద్యార్థుల హాజరుశాతంతో పాటు ఉత్తీర్ణత శాతం కూడా పెరిగింది. అప్పట్లో ఇదిమంచి ఫలితాలను ఇచ్చినా మరుసటి ఏడాది నుంచి ఎవరూ ముందుకు రాకపోవడంతో మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. దీంతో విద్యార్థుల హాజరు తగ్గి ఉత్తీర్ణత శాతంపై ప్రభావం చూపింది.

- ఫలితాలు మెరుగుపడతాయి..

దుర్గం రిషిత్- విద్యార్థి

ఆకలి సమస్యతో ఏకాగ్రత దెబ్బతింటోంది. దీంతో మధ్యాహ్నమే ఎక్కువమంది ఇంటి బాట పడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మాదిరిగానే ప్రభుత్వ కశాళాలల్లోనూ భోజనపథకం అమలు చేస్తే కచ్చితంగా ఫలితాలు మరింత మెరుగుపడతాయి.

- విద్యార్థులకు మేలు జరుగుతుంది..

- చంద్రయ్య, ప్రిన్సిపాల్

ప్రభుత్వ కళాశాలల్లో మధాహ్న భోజన పథకం అమలు చేయడం వల్ల విద్యార్థులకు మేలు జరుగుతుంది. వివిధ సరిసర ప్రాంతాల నుంచి విద్యార్థులు ఉదయమే ఖాళీ కడుపులతో వస్తూ మధ్యాహ్నం ఆకలితో ఇంటిబాట పడుతున్నారు. అనేకమంది విద్యార్థులు నీరసంగా ఉంటున్నారు. మధ్యాహ్న భోజనం అమలైతే విద్యార్థుల హాజరుశాతం పెరిగి మెరుగైన ఫలితాలు వస్తాయి.

# రియల్ ఎస్టేట్ కొంప ముంచిందే కేసీఆర్

# ప్రెస్ మీట్ లో జగ్గారెడ్డి సంచలన ఆరోపణలు

సత్యమేవ జయతే- హైదరాబాద్

ఎన్నికల కంటే ముందే రియల్ ఎస్టేట్ ను నాశనం చేసిందే కెసిఆర్ ఏ అని జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు.కేసీఆర్ నీ రేవంత్ అసెంబ్లీ కి రండి అని అడిగారు.
ప్రతిపక్ష నేత సభ పెట్టు అనాలి
కానీ ఇక్కడ రివర్స్ ఉంది
సీఎం... ప్రతి పక్ష నేతను సభకు రండి అని అడుగుతున్నారు.
స్పీకర్ కూడా అదే అడుగుతున్నారు.
మీరు ఫార్మ్ హౌస్...ఇంటి నుండి బయటకు రారు.
ఎవరు వచ్చినా... మీ ఇంటి దగ్గరకే రావాలి.
అసెంబ్లీ కి మీరు రారు...అసెంబ్లీ నీ మీ ఇంటికి తీసుకు రావాలా మరి? కేసీఆర్ కొడితే మాములు గా ఉండదు అంటా
ఏం కొడతావు...
మాటల్లో ఉన్న బలం..చేతుల్లో లేదు.మా కార్యకర్తలు కోపం వచ్చి ఉఫ్ అని అంటే గాలికి కొట్టుకు పోతాడు.తులం బంగారానికి ప్రజలు ఆశ పడ్డారు అని అవమాన పరుస్తున్నావా..?
తెలంగాణ ప్రజలను కించ పరిచారు....క్షమాపణ చెప్పు ప్రజలకు .
ప్రజలు అంత దిగజారి ఉన్నారా..?
తెలంగాణ మహిళలకు క్షమాపణ చెప్పాలి .
జవాబు దారిగ ఉంటాం
తెలంగాణ తల్లులను అవమానించారు .
తెలంగాణా తల్లులు అమ్ముడు పోయారు అని దిగజారి మాట్లాడారు.



పదేళ్లు ముఖ్యమంత్రి గా పని చేసిన కేసీఆర్..ఇంత దిగజారి మాట్లాడతారా, తెలంగాణ ప్రజలకు శాపనార్ధాలు పెడుతున్నావా..?
నీకు ఓట్లేస్తే జనం మంచి వాళ్ళు..
నీకు ఓటేయకపోతే మంచి వాళ్ళు కాదా!
వాళ్లకు శాపనార్ధాలు పెడతావా..?
అధికారం పోయింది అని బాధ కేసీఆర్ లో కనపడుతుంది.
సీఎంగా గా అందుబాటులో లేవు..
ప్రతిపక్ష నేతగా అందుబాటులో లేవు
కేసీఆర్ వి భక్వాస్ మాటలు మాట్లాడుతున్నారులి.

ఒక్కటి కరక్ట్ మాట్లాడరురోజు జనం నీ ఎలా మోసం చేయాలనే ఫాం హౌస్ లో ప్రాక్టీస్ చేస్తున్నారుసీఎం రేవంత్ దుబారా ఖర్చులు చేయడం లేదు .ఏడాది లో దుబారా చేసింది లేదు మేము గట్టిగా జవాబు ఇస్తాం .
నాలుగు కోట్ల మందిని రోడ్ల పాలు చేసి ..ఇప్పుడు మాట్లాడుతున్నావు.
రేవంత్ రెడ్డి సిఎం అయ్యే నాటకి లక్ష కోట్లు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి ఏదో ఒకటి చేద్దాం అనుకుంటే.. పెండింగ్ బిల్లులు టేబుల్ మీద పెట్టారు. కేసీఆర్ చేసిన ఏడు లక్షలకు వడ్డీలు కడుతున్నాం
కేసీఆర్ నాలుక కి హద్దు లేదు..ఖర్చు లేదు
తెలంగాణ ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేశారు.
తెలంగాణ ప్రజల బతుకు బజారు పాలు చేసిందు.జగ్గారెడ్డి
సీజనల్ ప్రతిపక్ష నేతగా మారాడు కేసీఆర్ . కేసీఆర్ ఐదు లక్షల మందితో సభ పెడితే
. మా సీఎం రేవంత్ తక్కువోడా
ఐదు లక్షల ఒక్క వేయి మందితో సభ పెడతాం
రాహుల్ గాంధీ సభ పెట్టు అంటే నేను పెడతా


ఐదు లక్షల మందితో సభా పెడితేనే...ప్రతిపక్ష నాయకుడు గా మొగుడు వి అనిపించుకో
నీ కంటే ఎక్కువ మందితో సభ పెట్టీ మోగాళ్లకు మొగుళ్లను అనిపించుకుంటాం

## సేవోద్గం ఫౌండేషన్ సేవలు అద్భుతం




సత్యమేవ జయతే బిమనూర్ నారాయణఖేడ్ ప్రాంతంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సేవోద్గం ఫౌండేషన్ సేవల అద్భుతంగా ఉన్నాయని కస్తూర్బా గాంధీ ఉపాధ్యాయులు కొనియాడారు. శుక్రవారం నాడు మనూరు మండలం పరిధిలోని పులుకుర్తి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఆర్థిక అవసరాలు ఉన్న విద్యార్థులకు సేవొద్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లేరు మండలంలో పూజారి అలేఖ్యకు నూతన గృహాన్ని కట్టించారని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో వేలాదిమంది విద్యార్థులకు లక్షలాది రూపాయలతో సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో గతంలో ప్రతి ఆదివారం అల్పాహారం అందించే వారిని గతంలో అనేకమార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించారన్నారు. అదేవిధంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలతో సేవొద్గం ఫౌండేషన్ ఫౌండేషన్ బాద్యులు జయ శ్రీ,కార్తీక్ చంద్రశేఖర్ ఆచార్య చేస్తున్న కృషిని ఉపాధ్యాయులు కొనియాడారు

## గాలి పోచమ్మ ఆలయ దశమ వార్షికోత్సవం



సత్యమేవ జయతే కుత్బుల్లాపూర్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్లోని గాలి పోచమ్మ బస్తి ఆలయం పదవ వార్షికోత్సవం సందర్బంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎన్ ఎమ్ సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి మాదాసు నర్సింహా, మాదాసు శ్రీనివాస్, కొలన్ జీవన్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి, గొంగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మందులు, చికిత్సతో కుష్ఠ నియంత్రణ

**- కుష్ఠ వ్యాధి నియంత్రణ జిల్లా అధికారి సాయిశోభ**

**- జిల్లాలో ప్రారంభమైన కుష్ఠ అవగాహన పక్షోత్సవాలు**



సత్యమేవ జయతే - భువనగిరి భువనగిరి : మందులు, చికిత్సలతో కుష్ఠ వ్యాధి నివారణ సాధ్యమని కుష్ఠ వ్యాధి నియంత్రణ జిల్లా అధికా రి డాక్టర్ టి.సాయిశోభ అన్నారు. గురువారం భువనగిరిలో ఆమె పక్షోత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. కుష్ఠ వ్యాధి లక్షణాలపై ముందస్తు అవగాహన పెంచుకోవాలని, వ్యాధి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య సిబ్బంది లేదా ప్రభుత్వ ఆస్పత్రులను సంప్రదించాలన్నారు. వ్యాధితో ఆందోళనకు గురికావద్దన్నారు. కుష్ఠ వ్యాధిగ్రస్తుల పై మహాత్మాగాంధీ చూపిన ఆదరణను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలోని 21 ఆయుష్మాన్ భారత్ కేంద్రాల్లో కుష్ఠ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించినట్లు, 15రోజులపాటు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి నిరోషా, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, పారా మెడికల్ సిబ్బంది ఆర్.రవీందర్‌రెడ్డి, పి.రాములు, కే.మాధవి, బి.బసవరాజ్, అజ్మీర్, రమేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రిచోరీ కేసులో తండ్రీకొడుకుల అరెస్ట్

**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల్**

**- వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు**

**విలేకర్ల సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు**



జోగులాంబ గద్వాల్ : బైక్‌పై వస్తున్న వ్యక్తితో మాటకలిపి రూ. లక్ష నగదును కాజేసిన తండ్రి, కొడుకును అరెస్ట్ చేసినట్లు ఎస్పీ శ్రీనివాసరావు తెలిపా రు. గురువారం గద్వాల పట్ట ణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ నెల 21న శాంతినగర్‌లోని మానవపాడు మండలం మద్దూర్ గ్రామానికి చెందిన బాలాసాహెబ్ శాంతినగర్‌లోని యూనియన్ బ్యాంకులో కుదువ పెట్టిన బంగారు ఆభరణాలు విడిపించుకోవడానికి లక్ష నగదుతో బైక్‌పై బ్యాంకు కు వెళ్లాడు. బ్యాంకు అధికారులు టెక్నికల్ సమస్య ఉందని చెప్పడంతో డబ్బులతో ఇంటికి వెళ్తున్న క్రమంలో ఒక వ్యక్తి అడ్రస్ అడుగుతూ.. మరో వ్యక్తి వ చ్చి తన బైక్ కవరులో ఉన్న లక్ష నగదు తీసుకొని బైక్‌పై పారిపోయారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి డీఎస్పీ మొగిలయ్య, సీఐ టాటాబాబు, ఎస్ఐ సంతో ష్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ క్రమంలో గురువారం మద్దూరు స్టేజీ సమీపంలో ఆ ఇదరిని అరెస్ట్ చేసి విచారించారు. బాలాసాహెబ్ డబ్బులు ఎత్తుకెళ్లింది వారే అని, ఇద్దరు తండ్రీ కొడుకులని, ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, బిట్రగుంట గ్రామానికి చెందిన వారుగా గుర్తిం చారు. తండ్రి పిట్ల శివకుమార్, అయన కుమారుడి (మైనర్) పై గతంలో కూడా పలు కేసులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూ పిన సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఎస్పీ సీఐ నాగేశ్వర్‌రెడ్డి, శాంతినగర్ ఎస్ఐ సంతోష్ ఉన్నారు.

## రైతు భరోసా డబ్బులు వేయండి

-ఇది కొనసాగుతున్న పథకమే...

-ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టకండి

-కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సత్యమేవ జయతే- హైదరాబాద్

-ఎన్నికలు గ్రాడ్యుయేట్లు, టీచర్లకే పరిమితం

-రైతు భరోసాతో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశమే లేదు

-ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు

-అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు

-ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్స్ లో వేయాల్సిందే

-రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాల్సిందే

-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా .. రైతు కూలీల అకౌంట్స్ లో వేయాల్సిందే

-ఎన్నికల కోడ్ సాకుతో ఆపితే ఊరుకునేది లేదు ...

-ప్రభుత్వ చేతకానితనాన్ని ఎన్నికల కోడ్ తో ముడి పెట్టొద్దు

-ఇండ్ల లబ్దిదారుల ఎంపికను కొనసాగించండి

-అవసరమైతే బీజేపీ పక్షాన ఎన్నికల సంఘానికి లేఖ పంపిస్తాం

-తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించండి

-అవసరమైతే అందరం కలిసి ఎన్నికల సంఘానికి విజ్ఞప్తిచేద్దాం...

-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్



ఎన్నికల కోడ్ సాకుతో రైతు భరోసా పథకాన్ని నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రైతు భరోసా పథకం కొనసాగుతున్న పథకమే అయినందున ఎన్నికల సంఘం నుండి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. పైగా జరిగే ఎన్నికలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు సంబంధించినవి అయినందును ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశాలు కూడా లేవన్నారు. అవసరమైతే బీజేపీ పక్షాన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ద్వారా ఎన్నికల సంఘానికి లేఖ పంపిందుకు కూడా సిద్ధమన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ఈరోజు (శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు.

తక్షణమే అఖిల పక్ష సమావేశాన్ని నిర్వహించి రైతు భరోసా సహా ఇటీవల ప్రారంభించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల నిర్మాణ లబ్దిదారులను వెంటనే ఎంపిక చేసి మంజూరు చేయాలని కోరారు. ఒకవేళ ఎన్నికల సంఘం కోడ్ సాకుతో ఆయా పథకాలను నిలిపివేయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

ఒకవేళ ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేస్తే అఖిలపక్షంతో కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి రైతుల ఖాతాల్లో రైతు భరోసా పైసలు జమ చేసేందుకు అనుమతి తీసుకుందామని కోరారు. ఇప్పటికే ఏడాది పాటు రైతు భరోసా పైసలు అందక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నెలలోనైనా ప్రస్తుతం గిట్టుబాటు ధర రాక, పంట పెట్టుబడులు పెరిగి రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని, ఈ తరుణంలో చేతికందే సొమ్మును కూడా ఆపేస్తే రైతు నోట్లో మట్టికొట్టినట్లే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారని, వీరిలో 40 వేల మందికి మాత్రమే మంజూరు చేసి మిగిలిన 99 శాతం మంది పేదల కడుపు కొట్టడం అమానవీయమన్నారు.

అట్లాగే వ్యవసాయ భూమిలేని 10 లక్షల మంది కూలీల కుటుంబాల బ్యాంకుల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎకరాకు రూ.6 వేల చొప్పున డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం 20 వేల 336 మంది ఖాతాల్లోనే డబ్బులు జమ చేసి, మిగిలిన 9 లక్షల 79 వేల మందికిపైగా కూలీలకు జమ చేయకపోవడం అన్యాయమన్నారు.

అట్లాగే రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల కోసం అందిన 70 లక్షలకు పైగా దరఖాస్తుల్లో ... దాదాపు 40 లక్షల మంది పేదలు ఇండ్లకు అర్హులని తేలితే ఇప్పటి వరకు 72 వేల 406 మందికి మాత్రమే ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, మిగిలిన వారిని ఎంపిక చేయకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే ప్రతి ఒక్క లబ్దిదారుడికి రైతు భరోసా సొమ్ము వేయడంతోపాటు మిగిలిన 3 పథకాలకు సంబంధించి లబ్ది చేకూర్చే ప్రక్రియను కొనసాగించలని డిమాండ్ చేశారు.

## హైదంబాద్‌లో సైన్స్‌సిటీ

## రూ.232.7కోట్లతో ఏర్పాటు యువతను

## ఖ్యాతి ఎక్స్ వేదికగా కేంద్రమంత్రి

## కిషన్‌రెడ్డి ప్రకటన

హైదరాబాద్‌ను శాస్త్రీయ ఆవిష్కరణలకు కేంద్రంగా మార్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా రూ.232.7 కోట్ల నిధులతో సిఎస్ఐఆర్ ఐఐసిటిలో త్వరలో సైన్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తోందని ఆయన శుక్రవారం ట్విట్టర్ వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రపంచ స్థాయి సౌకర్యం యువతను పరిశోధనల వైపు ప్రేరేపిస్తుందని, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని తెలిపారు. తెలంగాణ యువతకు ఆచరణాత్మక అభ్యాస అనుభవాలను అందిస్తుందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ సైన్స్ సెంటర్‌లో -ఇంటరాక్టివ్, ఇమ్మర్సివ్ ఎగ్జిబిట్స్, -ఖగోళ శాస్త్రం, అంతరిక్ష శాస్త్రం,-రోబోటిక్స్, ఇన్నోవేషన్ హబ్, 3డి డిజిటల్ డోమ్ థియేటర్, -వాక్-త్రూ అక్వేరియం, -మోషన్ సిమ్యులేటర్ వంటి విభాగాలతో పాటు -విద్యార్థి కార్యకలాపాలు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్‌లో సైన్స్ సిటీ ఏర్పాటుతో శాస్త్ర పరిశోధన రంగంలో హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖాతికి చేరుతుందని వెల్లడించారు. తెలంగాణలోని విద్యార్థులు, పరిశోధకులకు విజ్ఞాన శాస్త్రాన్ని ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా మార్చడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ ఇప్పటికే సాంకేతికత, పరిశోధనలకు ప్రసిద్ధి చెందిందని గుర్తు చేస్తూ సైన్స్ సిటీ శాస్త్రీయ అభివృద్ధిలో అగ్రగామిగా తన స్థానాన్ని మరింత విస్తరింప చేస్తుందని

# సినిమా డైలాగులు వద్దు అసెంబ్లీకి రా లెక్కలు చెప్తాం: సీఎం రేవంత్ రెడ్డి



సత్యమేవ జయతే- హైదరాబాద్ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలను విమర్శించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడుతూ, తెలంగాణను అప్పుల గడ్డకెక్కించినట్లు ధ్వజమెత్తారు. 2023లో మా వద్దకి రూ.7 లక్షల కోట్లు అప్పు చేయడంతో వచ్చిన తెలంగాణ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.18వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేసింది. ఈ రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు.

సినిమా డైలాగులు వద్దు కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుదామని అనుకుంటే,ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజంగా నీకు గట్టిగా కొట్టే దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు.

కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. దళితుల కోసం 3 ఎకరాల భూమి, దళిత సీఎం, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వంటి హామీలను ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్ కు ఉంటే, అది ప్రజల్ని మోసం చేయడమే అని రేవంత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు.

పదేళ్ల పాటు పాలించిన కేసీఆర్, ప్రజల నుంచి తప్పించి పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టుల గురించి హామీ ఇచ్చి, స్వంత ప్రాజెక్టులలో రుణాలు చెయ్యడమే అన్యాయంగా ఉందన్నారు.

అంతేకాకుండా..'అసెంబ్లీ ఎన్నికలను అడ్డు పెట్టుకుని రైతు బంధు ఎగ్గొట్టిన చరిత్ర కేసీఆర్‌ది. ఆయన ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులను మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల ఖాతాలో వేశాం.

2014 నుంచి 2023 డిసెంబర్ వరకు కేసీఆర్ చేసిన రైతు రుణమాఫీ కేవలం రూ.18వేల కోట్లు మాత్రమేనని,అన్నారు ఇందులో మిత్తికి పోగా నికరంగా ఆయన చేసిన రుణమాఫీ కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 21వేల కోట్లు రుణమాఫీ చేశాం. మేం రుణమాఫీ చేయలేదంటు న్న కేసీఆర్ ఫాం హౌస్ కు వచ్చినోళ్లకు చోద్యం చెప్పుడు కాదు.. అసెంబ్లీకి రా లెక్కలు చెబుతాం..

రైతుల జాబితాతో సహా మేం చేసిన రుణమాఫీ లెక్కలు చూపిస్తాం.. నీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి రా.. నీలా ఇచ్చిన హామీ లను ఎగ్గొట్టి పంగనామాలు పెట్టిన చరిత్ర నాది కాదు..

# నెక్లెస్‌రోడ్‌లో గద్దర్ మెమోరియల్

%ఎందరోయోధులకు స్ఫూర్తిప్రదాత

ఆయనను అవమానిస్తే సహించేది

లేదు గద్దరన్నను గేట్ బయట

కూర్చోబెట్టిన ఆయన గేట్లు


బద్దలయ్యాయి గద్దర్ జయంతి

సభలో సిఎం రేవంత్‌రెడ్డి

ఆయన కుటుంబం సర్వం కోల్పోయింది

నెక్లెస్‌రోడ్‌లో గద్దర్ మెమోరియల్ ఏర్పాటు

గద్దర్ జయంతి సభలో సిఎం రేవంత్



హైదరాబాద్: ప్రజా యుద్ధ నౌక గద్దర్ కుటుంబం సర్వం కోల్పోయింది. వారు ఏనాడు కంటినిండా నిద్ర పోలేదు. నిరంతరం గద్దర్ ప్రజల్లో ఉన్నారు. గద్దర్ తన గళంతో సమాజానికి స్ఫూర్తినిచ్చారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో జరిగిన గద్దర్ జయంతి సభలో సిఎం రేవంత్ రెడ్డి మా ట్లాడుతూ గద్దరన్నతో తనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. గత పదేళ్లలో రాజకీయ పరమైన ఇబ్బందులు ఉన్నప్పుడు, ఒంటరిగా అనిపించినప్పుడు గద్దరన్నతో మాట్లాడేవాడినని తెలిపారు. పోరాటానికి ప్రజల గుర్తి ంపు ఉంటుందని తనలో స్ఫూర్తిని నింపేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గద్దర్ అవార్డు కమిటీని ఏర్పాటు చేసేలా భట్టి విక్రమార్కకు బాధ్యతలు అప్పగించామని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.గద్దర్ మరణం సమాజానికి చేరకుండా ఆనాటి ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. గద్దర్ ఒంటరి కాదు అందరం ఉన్నామని చెప్పి ఎల్బీ స్టేడియానికి ఆయన భౌతిక కాయాన్ని ప్రజల సందర్శన కోసం తీసుకెళ్లామన్నారు. ప్రభుత్వం ఎల్బీ స్టేడియం గేట్లకు తాళాలు వేస్తే అధికారులను హెచ్చరించి తెరిపించానని ఆయన తెలిపారు. లక్షలాది మంది యోధులను, పోరాట స్ఫూర్తిని ఇచ్చిన సిద్ధాంతకర్తగా గద్దర్‌ను చూడాలన్నారు. గద్దర్ సైద్ధాంతిక కట్టుబాటుతో చివరిశ్వాస వరకు కొనసాగా రన్నారు. చుక్క రామయ్య, అందెశ్రీ, జయధీర్ తిరుమల్ రావు, గోరెటి వెంకన్న, గద్దర్‌కు పద్మ అవార్డులు ఇవ్వాలని కేంద్రానికి ప్రతిపాదించా మన్నారు. వారెవ్వరు కాంగ్రెస్ నాయకులు కాదనీ, కేంద్ర ప్రభుత్వం అనేది మిథ్య అని, రాష్ట్రాల కలయికనే దేశమని ఆయన అన్నారు. మాజం కోసం మమేకం అయినా వారిని గుర్తించాలన్నదే తమ అభిమతమని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పక్క రాష్ట్రంలో ఐదుగురికి పద్మ అవార్డులు ఇచ్చారు. తెలంగాణ ప్రతిపాదించిన ఐదుగురు ఎందులో తక్కువ..? ప్రధానమంత్రికి తమ నిరసన తెలియజేస్తూ లేఖ రాశామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్‌లోనైనా తమ తప్పును సరిదిద్దుకుంటారని భావిస్తున్నామన్నారు. కేంద్ర మంత్రి ఒకరు ఇష్టానుసారంగా మాట్లాడారని, గద్దరన్నను మరోసారి కించపరిస్తే ఆ పార్టీ ఆఫీస్ అడ్రస్ మార్చుకోవాల్సి వస్తుందన్నారు. నీ పార్టీ ఆఫీసు గద్దరన్న రాష్ట్రంలో ఉంది గుర్తు పెట్టుకో, నీ పార్టీ ఆఫీసు ఉన్న ప్రాంతానికి గద్దరన్న పేరు పెడతా, ఏం చేస్తారు, గద్దర్‌ను గేటు బయట కూర్చొపెట్టిన ఆయన గేట్లు బద్దలయ్యాయి, గేటు బయట కూర్చొపెట్టిన ఆయనకు పట్టిన గతే బిజెపి నాయకులకు పడుతుందన్నారు. కేంద్రాన్ని ఇక అడగం, మేమే సంతకం పెడతాం, సైద్ధాంతిక విభేదాలపైన చర్చ చేసే వాళ్లు, గౌరవించే వాళ్లు లేరా..? తనను విమర్శించే వారి మాటల్లోని మంచిని తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.ఈ ప్రభుత్వం ప్రజలదని, ప్రజలు ఏం ోరుకుంటున్నారో ఆ విధానాలను కొనసాగిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో ఏనాడు దళితుడిని వైఎస్ ఛాన్సలర్‌గా నియమించ లేదని, తాము నియమించామని, సామాజిక న్యాయాన్ని గుర్తు పెట్టుకొని యూనివర్సిటీ విసిలను నియమించామన్నారు. గద్దర్‌ను వ్యక్తులు గుర్తించనంత మాత్రాన విలువ తగ్గదన్నారు. కోహినూర్ వజ్రం విలువ ఏనాడు తగ్గదని, గద్దర్ స్ఫూర్తి మన దగ్గరుందన్నారు. మహాత్మా గాంధీనే గుర్తించని వారు గద్దర్ గుర్తిస్తారని ఎలా అనుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప వ్యక్తుల గౌరవం తగ్గకుండా చూస్తుందని సిఎం రేవంత్ తెలిపారు. జీఓ ఇచ్చేంత వరకు గద్దర్ కూతురు వెన్నెలకు పదవి ఇస్తున్నట్లు తెలియదన్నారు. గద్దర్ స్ఫూర్తిని కొనసాగించడానికి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కంచె అయిలయ్య సూచన మేరకు మహిళా యూనివర్సిటీకి చాకలి అయిలయ్య పేరు పెట్టామన్నారు. ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవని, సలహాలు, సూచనలను పాటిస్తుందన్నారు. నెక్లెస్‌రోడ్డులో గద్దర్ మెమోరియల్ ఏర్పాటు కోసం నిర్ణయం తీసుకుంటామన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గద్దర్ భావజాలాన్ని యావత్తు క్యాబినెట్ నమ్ముతుందన్నారు. గద్దర్ కు పద్మ పురస్కారం ఇవ్వడమంటే భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమేనని అన్నారు. అందరూ చదువుకోవాలన్న గద్దర్ ఆలోచన ప్రకారమే ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసిందన్నారు.గద్దర్ ఆలోచనలు భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లి భవిష్యత్తు తరాలకు అందించడానికి గద్దర్ ఫౌండేషన్ ఏర్పాటు అయిందన్నారు. కుల, మత ప్రాంతాలకు అతీతుడైన విశ్వ మానవుడు గద్దర్ అన్నారు. తత్వానికి సరి హద్దులు లేకుండా అనేక తత్వాలను దాటి ఆలోచన చేసిన గొప్ప మేధావి గద్దర్ అని భట్టి కొనియాడారు. గత దశాబ్ద కాలంగా అవార్డులు మరిచిన సినిమా కళాకారులకు వచ్చే ఉగాది సందర్భంగా గద్దర్ పేరిట అవార్డులు ప్రధానం చేస్తామని, అది చరిత్రలో నిలిచిపోతుందన్నారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా' అనే పాటతో యావత్తు తెలంగాణను కదిలించి, ఉద్యమంలో నడిపించి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాదులు వేసిన గొప్ప పోరాట యోధుడు గద్దర్ అని భట్టి పేర్కొన్నారు.

50 ఏళ్ల పాటు ఆట, పాట, మాటలతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన యోధుడు గద్దర్ అని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ గర్వించే బిడ్డ అని ఆయన తెలిపారు. జీవితాంతం పీడితవర్గ పక్షపాతిగానే జీవనం సాగించారన్నారు. త్యాగానికి, పోరాటానికి నిలువెత్తు ప్రతిరూపం గద్దర్ అని ఆయన అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సమాజానికి ఆయన విశేషమైన సేవలందించారన్నారు. తెలంగాణ కోసం తన ఆట పాటలతో స్వరాష్ట్ర చైతన్యాన్ని రగిలించారన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు గద్దర్ ఊపిరి అయ్యారన్నారు. గద్దర్ మన మధ్య లేకపోవడం తెలంగాణకు తీరనిలోటు అన్నారు.

# తాజా ఫ్రూట్స్‌తోనే ఆరోగ్యం..

## - పండ్లు,పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు. మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?

ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

### పుచ్చకాయతో ఎంతో చలువ..

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజో, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

### పోషకాల సపోట..

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

### దానిమ్మతో రక్తహీనత దూరం..

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

### అరటితో జీర్ణం..

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

### పైనాపిల్‌లో ఎన్నో విలువలు..

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

### జామతో జీవకణాల వృద్ధి..

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పొడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

### శరీర వేడి తగ్గించే కర్బూజ..

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది.

ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది.

ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

### యాపిల్‌కు సాటిలేదు..

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది.

అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

### నిమ్మకు తిరుగులేదు..

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది.

ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి.

ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

### రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్ధకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.

### బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..


బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది.

కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

### మామిడితో మజా..

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# మీ పిల్లలకు టీకాలు వేయిస్తున్నారా? అయితే ఈ విషయాలు తప్పకుండా గుర్తుంచుకోండి



పుట్టినప్పటి నుంచి బిడ్డకు ఎప్పటికప్పుడు ఎన్ని టీకాలు వేయాలో తల్లిదండ్రులకు తప్పనిసరిగా తెలిసే ఉంటుంది. ప్రతి బిడ్డకు సకాలంలో టీకాలు వేయడం చాలా అవసరం. పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలంటే పీడియాట్రిక్ వైద్యుడు సూచించిన టీకాలు వేయాలి. పిల్లలకు టీకాలు వేయడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం. అయితే పిల్లలకు టీకాలు వేయించే ముందు తల్లిదండ్రులు తప్పకుండా ఈ విషయాలు గుర్తుపెట్టుకోవాలి. అవేంటో తెలుసుకుందాం.

### రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది:

ప్రస్తుత కాలంలో టీకాలు కూడా ఖరీదైనవి. ముఖ్యంగా, నొప్పిలేని టీకాలు అందుబాటులో ఉన్నాయి. అంటు వ్యాధులతో పోరాడే ప్రయత్నంలో, మానవ రోగనిరోధక శక్తిని సున్నితం చేయడం ద్వారా టీకా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వ్యాక్సినేషన్ అనేది వ్యాధికారక లేదా వ్యాధికారక ప్రేరిత ప్రోటీన్‌లలో కొంత భాగాన్ని బహిర్గతం చేసిన తర్వాత మానవ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థ వ్యాధికారక కారకాలకు వ్యతిరేకంగా ప్రతిరోధకాలను, జ్ఞాపకశక్తి కణాలను ఉత్పత్తి చేస్తుంది. వ్యాధిని కలిగించే సూక్ష్మజీవులతో పోరాడటానికి సహాయపడుతుంది. పిల్లలు అనేక వ్యాధులకు గురవుతారు. బాల్యంలో రోగనిరోధకత బలమైన రక్షణ ప్రతిస్పందన, సమర్థత, రక్షణ వ్యవధిని అందిస్తుంది.

### టీకాల విషయంలో వీటిని గుర్తుంచుకోండి:

- మీ శిశువైద్యునితో రోగనిరోధకత షెడ్యూల్ గురించి తెలుసుకోని వాటి గురించి చర్చించండి
- మునుపటి టీకాల రికార్డును డాక్టరుకు చూపించండి.
- మునుపటి టీకా దుష్ప్రభావాల గురించి చెప్పండి
- పిల్లల గురించి ముందుగా ఉన్న ఏవైనా వైద్య పరిస్థితులను తెలియజేయండి
- టీకాలు వేయడానికి ముందు పిల్లవాడు ఆరోగ్యంగా ఉన్నాడా లేదా పరీక్షించండి.
- నొప్పిని తగ్గించడానికి ఇంజెక్షన్ సైట్‌పై గట్టిగా నొక్కండి.
- టీకా నుండి ఏవైనా దుష్ప్రభావాల కోసం చెక్ చేయండి.

### టీకా విషయంలో ఇలా చేయకూడదు:

- టీకాలు వేయించే విషయంలో తల్లిదండ్రులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. అర్హత ఉన్న వైద్యుడి దగ్గర మాత్రమే టీకాలు వేయించాలి.
- టీకా షెడ్యూల్‌ను మిస్ చేయవద్దు
- ఇంజెక్షన్ సైట్‌ను తీవ్రంగా రుద్దవద్దు
- టీకాకు ముందు డాక్టర్ సూచించని మందులు, యాంటీబయాటిక్స్ ఇవ్వవద్దు.



# హార్ట్ అటాక్‌కి ప్రధాన కారణాలివే.. వీటికి దూరంగా ఉన్నారంటే మీ చిట్టి గుండె సురక్షితం..



ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు.. ప్రస్తుత కాలంలో మానవాళిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యలలో గుండెపోటు ప్రథమ స్థానంలో ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఈ రోజుల్లో మనం పాటిస్తున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలి నేపథ్యంలో గుండె సంబంధిత సమస్యలు అనేవి సర్వసాధారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఇంకా గుండెపోటు ప్రాణాంతకమని అయితే దాని నుంచి తప్పించుకోవడం చాలా తేలిక అని వారు సూచిస్తున్నారు. అయితే అంతకంటే ముందు గుండెపోటుకు కారణాలేమిటో తెలుసుకుని, దానికి మూలమైన కారకాలకు దూరంగా ఉంటే చాలని చెబుతున్నారు. ఈ క్రమంలో గుండెపోటుకు కారణాలేమిటో ఇప్పుడు తెలుసుకుందా..

### గుండెపోటుకు కారణాలు

హైబీపీ: గుండెపోటు వంటి హృదయ సంబంధిత సమస్యలకు అధిక రక్తపోటు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. రక్త నాళాల్లో ప్రవహించే రక్తం ఒత్తిడి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు గుండె పోటు వస్తుంది. అలాగే ఈ విధమైన రక్తపోటు గుండె ఆరోగ్యంతో పాటు కిడ్నీలు, బ్రెయిన్, కాలేయం వంటి ఇతర అవయవాల పనితీరు, ఆరోగ్యాన్నికూడా ప్రభావితం చేస్తుంది. ఈ నేపథ్యంలో రక్తపోటుకు కారణమయ్యే ఆహారాలకు దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. జీవనశైలి: శారీరక శ్రమ లేకపోవడం, ఎక్కువ సమయం కూర్చొని పనిచేయడం వంటి జీవనశైలి అలవాట్ల కారణంగా కూడా గుండెపోటు సంభవించే ప్రమాదం ఉందని కార్డియాలజిస్ట్‌లు పేర్కొంటున్నారు. ఈ మేరకు ప్రతిరోజు భోజనం తర్వాత కనీసం 10 నిముషాలు లేదా 400 మీటర్లు అయినా నడవడం మంచిదని వారు సూచిస్తున్నారు.

### ప్రకృతి సంరక్షణ కోసం ప్రధాని మోదీ పిలుపు..


ఆహారపు అలవాట్లు: తినే ఆహారమే ప్రధానంగా మన ఆరోగ్యంపై ప్రధానంగా ప్రభావం చూపుతుంది. ఎలా అంటే ఉప్పు, కొవ్వు, చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఫలితంగా అది గుండె పోటుకు దారితీస్తుంది. కాబట్టి ఆహారం విషయంలో కూడా జాగ్రత్త వహించాలని నిపుణులు చెబుతున్నారు.

**మద్యపానం:** పరిమితమైన మోతాదులో మద్యం తాగితే ఆరోగ్యానికే ప్రయోజనం, కానీ మితిమీరితే ప్రాణాలకే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుకు కూడా అధిక మోతాదులో మద్యం తాగడమే కారణమని వారు అంటున్నారు.

**ధూమపానం:** పొగ తాగడం ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు.

ఎందుకంటే సిగరెట్లు, పొగాకు నుంచి వచ్చే పొగ రక్తనాళాల్లో ఫలకం ఏర్పడేలా చేసి గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతాయి. కాబట్టి పొగ తాగకపోవడమే మీ గుండెకు, ఆరోగ్యానికి శ్రేయస్కరం.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడైె శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..

ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి.హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.




**మేషం**
ఒక ముఖ్యమైన పని పూర్తికావడంతో మిక్కిలి ఆనందిస్తారు. కీర్తి, ప్రతిష్ఠలు పొందుతారు. ప్రయత్నకార్యాల్లో దిగ్విజయాన్ని పొందుతారు. ఆకస్మిక ధనలాభం ఉంటుంది. కుటుంబం అంతా సంతోషంగా కాలక్షేపం చేస్తారు. శాశ్వత పనులకు శ్రీకారం చుడతారు.

**వృషభం**
గౌరవ మర్యాదలకు లోపం ఉండదు. అనవసర వ్యయ ప్రయప్రయాసలు ఉంటాయి. వృథా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. మానసిక ఆందోళనతోనే కాలం గడుపవలసి వస్తుంది. బంధు మిత్రులతో వైరం ఏర్పడకుండా జాగ్రత్త వహించాలి. శారీరకంగా బలహీనులవుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం**
కళాకారులు, మీడియా రంగాల వారికి మంచి అవకాశాలు లభిస్తాయి. దేహాలంకరణకు ఎక్కువ ప్రాధాన్యమిస్తారు. కుటుంబ సౌఖ్యం సంపూర్ణంగా ఉంటుంది. బంధు, మిత్రులను కలుస్తారు. పేరు, ప్రతిష్ఠలు సంపాదిస్తారు. నూతన వస్తు, వస్త్ర, ఆభరణాలను పొందుతారు.

**కర్కాటకం**
అద్భుతమైన అవకాశాలను పొందుతారు. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేరుతాయి. ముఖ్యమైన శుభవార్తలు వింటారు. ఆత్మీయుల సహాయ, సహకారాలు సంపూర్ణంగా లభిస్తాయి. అనుకోకుండా డబ్బు చేతికందుతుంది. నూతన వస్తు, ఆభరణాలు సేకరిస్తారు.

**సింహం**
స్థిరాస్తులకు సంబంధించిన సమస్యలు పరిష్కరింపబడతాయి. నూతన గృహకార్యాలపై శ్రద్ధవహిస్తారు. ఆకస్మిక ధనలాభంతో ఆనందిస్తారు. బంధు, మిత్రులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. దైవదర్శనం చేసుకుంటారు. భక్తిశ్రద్ధలు అధికమవుతాయి.

**కన్య**
కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధనలాభంతో రుణబాధలు తొలగిపోతాయి. సమాజంలో మంచిపేరు సంపాదిస్తారు. ఇతరులు మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవడానికి కృషిచేస్తారు. స్త్రీలు, బంధు, మిత్రులను కలుస్తారు.

**తుల**
నూతన కార్యాలు ఆలస్యంగా ప్రారంభిస్తారు. అల్పభోజనం వల్ల అనారోగ్యాన్ని పొందుతారు. ఏదో ఒక విషయం మిమ్మల్ని మనస్తాపానికి గురిచేస్తుంది. వీలైనంతవరకు అసత్యానికి దూరంగా ఉండటం మంచిది. అనవసర భయాందోళనలకు లోనవుతారు.

**వృశ్చికం**
మిక్కిలి ధైర్య, సాహసాలు కలిగి ఉంటారు. సూక్ష్మబుద్ధితో విజయాన్ని సాధిస్తారు. మీ పరాక్రమాన్ని ఇతరులు గుర్తిస్తారు. శత్రుబాధలు తొలగిపోతాయి. శుభకార్య ప్రయత్నాలు సులభంగా నెరవేర్చుకుంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. ఆకస్మిక లాభాలు ఉంటాయి.

**ధనుస్సు**
విదేశయాన ప్రయత్నాలకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. మెలకువగా ఉండటం అవసరం. స్థానచలనం ఏర్పడే అవకాశాలు ఉంటాయి. రుణలాభం పొందుతారు. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఉంటాయి.

**మకరం**
కుటుంబకలహాలు దూరమవుతాయి. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవుతాయి. వృథా ప్రయాణాల వల్ల అలసట చెందుతారు. చెడు పనులకు దూరంగా ఉండటం మంచిది. అందరితో స్నేహంగా ఉండటానికి ప్రయత్నించాలి. ఆర్థిక ఇబ్బందులు స్వల్పంగా ఉంటాయి.

**కుంభం**
ఆర్థిక ఇబ్బందులు ఉండవు. నూతన వస్తు, ఆభరణాలు ఖరీదు చేస్తారు. స్నేహితులను కలుస్తారు. ఇతరులకు మంచి సలహాలు, సూచనలిస్తారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ధైర్యసాహసాలతో కొన్ని పనులు పూర్తిచేస్తారు. శుభవార్తలు వింటారు.

**మీనం**
ప్రయత్నకార్యాలన్నీ సంపూర్ణంగా ఫలిస్తాయి. ఆకస్మిక ధనలాభం ఏర్పడుతుంది. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. పిల్లలకు సంతోషాన్ని కలుగజేస్తారు. కళాత్మక వస్తువులను సేకరిస్తారు. బంధు, మిత్రులను కలుస్తారు. కొత్త కార్యాలకు చక్కని రూపకల్పన చేస్తారు.

# రాముడు నడయాడిన ‘రామతీర్థం’

**భక్తుల కొంగు బంగారంగా.. మెట్ట ప్రాంత ఆరాధ్య దైవంగా.. పతిభక్తికి ప్రతిరూపంగా.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా.. అంటరానితనం నిర్మూలనకర్తగా.. వలస వాసుల వరాల తల్లిగా విరాజిల్లుతున్న నర్రవాడ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్నాయి. ఏటా జ్యేష్ఠ మాసంలో వచ్చే పౌర్ణమి దాటిన మొదటి ఆదివారం నుంచి గురువారం వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగుతాయి. ఉత్సవాలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన వారు హాజరవుతారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవదాయ శాఖ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.**



వెంగమాంబ చరిత్ర దుత్తలూరు మండలం నర్రవాడ పంచాయతీ మజరా గ్రామమైన వడ్డిపాళెం వాస్తవ్యులైన పచ్చవ వెంగమనాయుడు, సాయమ్మ దంపతులకు కుల దైవమైన రేణుకాదేవి అనుగ్రహంతో వెంగమాంబ జన్మించింది. వెంగమాంబకు చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక చింతన ఉండేది. వెంగమాంబకు నర్రవాడకు చెందిన వేమూరి గురవయ్యతో తల్లిదండ్రులు వివాహం జరిపించారు. వివాహానంతరం భర్తకు అనుకూలంగా ఉంటూ ఆదర్శ దంపతులుగా ఉండేవారు. కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడేవారు. అభాగ్యులను ఆదుకుంటూ ఆదర్శ గ ృహిణిగా నిలిచారు. అగ్రవర్ణాలు దళితులను మంచినీటి బావుల వద్దకు రాకూడదనే సమయంలో ఈమె నీటిని చేది దళితులకు అందించేవారు. వారి కోసం బావిని కూడా తవ్వారు.

ఇప్పటికీ ఆ బావిని వేమూరి వారి బావిగా పిలుస్తున్నారు. ఒక రోజు ఆమె భర్త గురవయ్యనాయుడు పశువులను మేపేందుకు గ్రామ సమీపంలోని అడవికి వెళ్లారు. దీన్నే దొడ్డకొండ అంటారు. అదే సమయాన వెంగమాంబ స్నేహితులతో కలిసి గడ్డికోసం అడవికి వెళ్లారు. ఇంతలో అకస్మాత్తుగా దొంగలు వచ్చి వెంగమాంబ, స్నేహితులను అటకాయించారు. దీంతో బిగ్గరగా కేకలు వేశారు. అడవిలో ఉన్న గురవయ్య ఒక్క ఉదుటున అక్కడికి చేరుకుని దొంగలతో తలపడ్డారు. దొంగలందర్నీ హతమార్చగా ఒక దొంగ చాటుగా ఈటెతో గురవయ్య గుండెకు విసిరాడు. దీంతో గురవయ్యకు తీవ్రగాయమై రక్తస్రావమై స్పృహ కోల్పోయారు. మూడు రోజుల పాటు భార్య వెంగమాంబ, గ్రామస్తులు ఎన్ని సపర్యలు చేసినా స్పృహలోకి రాలేదు. దీంతో వెంగమాంబ తన భర్త మరణించకముందే ముత్తయిదువుగా అగ్నిగుండ ప్రవేశం చేయాలని నిర్ణయించుకొని తల్లిదండ్రులు, గ్రామస్తులను ఒప్పించారు. నర్రవాడ గ్రామంలోని మధ్యభాగాన అందరూ చూస్తుండగానే అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఆమె అగ్నిగుండ ప్రవేశం చేసిన తెల్లవారి అక్కడ వెంగమాంబ మంగళసూత్రాలు, పైటకొంగు కాలకుండా గ్రామస్తులకు కనిపించాయి. అనంతరం వెంగమాంబ తన స్నేహితురాలైన తుమ్మల పెదవెంగమ్మ, వెంగమాంబ బావగారైన ముసలయ్యనాయుడికి కల్లో కనిపించి తనకో దేవాలయాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం వెంగమాంబకు దేవాలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఏటా అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

**అమ్మ పెట్టుబడితో వ్యాపారంలో అధిక ఆదాయాలు**

వెంగమాంబ పేరంటాలు దేవస్థానం తరఫున అమ్మవారి నగదును భక్తులకు అందజేస్తారు. భక్తులు రూ.100 చెల్లిస్తే అమ్మవారి నగదును చిల్లర రూపంలో రూ.80 అందజేస్తారు. ఈ నగదును వ్యాపార పెట్టుబడిలో కలపగా అధిక ఆదాయాలు వస్తాయనేది భక్తుల నమ్మకం. ఈ విధంగా అధిక ఆదాయాలు పొందిన భక్తులు అమ్మవారి దేవస్థాన అభివ ృద్ధికి తమ వంతు కానుకలను అందిస్తున్నారు. అమ్మవారి పేరుతో పలు జిల్లాలు, రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు, హోటళ్లు నడుస్తున్నాయి.

**దేవస్థానానికి చేరుకునేదిలా..**

దుత్తలూరు మండలం నర్రవాడలో దేవస్థానం ఉంది. ఇక్కడికి చేరుకోవాలంటే నెల్లూరు నుంచి దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గంలో నర్రవాడలో దిగాలి. ఒంగోలు నుంచి కందుకూరు మీదుగా దుత్తలూరు వెళ్లే మార్గాన, కడప నుంచి బద్వేలు, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు వెళ్లే మార్గాన, పోరుమామిళ్ల నుంచి సీతారామపురం, ఉదయగిరి, దుత్తలూరు మీదుగా పామూరు మార్గాన నర్రవాడకు చేరుకోవాలి.

**బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు**

ఐదు రోజుల పాటు జరిగే అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 23న నిలుపు కార్యక్రమంతో ప్రారంభంకానున్నాయి. అదే రోజున సంతానం లేని మహిళలు అమ్మవారి ముందు వరపడతారు. 24న వెంగమాంబ, గురవయ్య రథోత్సవం, సంతానం లేనివారు వరపడతారు.

25న రథోత్సవం, 26న ఉదయం వెంగమాంబ, గురవయ్య కల్యాణోత్సవం, పసుపు, కుంకుమ ఉత్స వం, రాత్రికి ప్రదానోత్సవం, వివిధ సాంస్క ృతిక కార్యక్రమాలు జరుగుతాయి. ఉత్సవాల్లో చివరి రోజైన 27న పొంగళ్లు, ఎడ్ల బండలాగుడు పందేలు, తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సారి బ్రహ్మోత్సవాలు జరిగే అన్ని రోజుల్లో అన్నదా న, ప్రత్యేక సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

## ఎడిటోరియల్

# డ్రగ్స్ పాలిట్రిక్స్!

విశాఖ పోర్టులో భారీ మొత్తంలో మాదక ద్రవ్యాల పట్టివేత దేశాన్నే ఉలికిపాటుకు గురి చేసింది. అంతర్జాతీయ డ్రగ్స్ మాఫియా మన నట్టింటి దాకా రావడం ఆందోళనకరంకాగా, దీనిలో ప్రధాన రాజకీయ పార్టీల ప్రమేయం ఉందన్న విమర్శలు బ్లాస్ట్ కావడం కల్లోలం రేపుతున్నాయి. బ్రెజిల్‌లో శాంతోస్ పోర్టు నుంచి బయలుదేరిన నౌక జర్మనీ మీదుగా వైజాగ్ పోర్టుకు చేరుకొని, స్థానిక సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బుక్ అయిన కంటైనర్‌ను దించి వెళ్లిపోయింది. కంటైనర్‌లో నిషేధిత డ్రగ్స్ ఉన్నాయని ఇంటర్‌పోల్ ద్వారా మన దేశాన్ని అప్రమత్తం చేశారు. సిబిఐ, కస్టమ్స్ అధికారులు విశాఖకొచ్చి కంటైనర్‌ను పరిశీలించి నార్కోటిక్ పరీక్షలు చేసి అత్యంత ప్రమాదకర కొకైన్, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలున్నట్లు గుర్తించి నిర్ధారణ కోసం నమూనాలను ల్యాబ్‌కు పంపారు. రిపోర్టులు రావడానికి రెండు వారాలు పడుతుందంటున్నారు. కంటైనర్‌లో రొయ్యల మేతకు ఉపయోగించే డ్రైడ్ ఈస్ట్‌లో డ్రగ్స్ మిక్స్ చేశారన్నది అభియోగం. వెయ్యి బస్తాల్లోని 25 వేల కిలోల డ్రైడ్ ఈస్ట్‌లో ఐదు వేల కిలోల డ్రగ్స్ మిక్స్ అయ్యాయని అంచనా. విలువ రూ.లక్ష కోట్లకు పైమాటేనంటున్నారు. యువతను నిర్వీర్యం చేసే మన ఆర్థిక వ్యవస్థను దారుణంగా దెబ్బతీసే డేంజరస్ డ్రగ్స్ నిరోధానికి కేంద్ర సంస్థల్లో సాచివేత తిష్ట వేసిందనడానికి విశాఖ ఉదంతమే ఉదాహరణ. ఇంటర్‌పోల్ చెప్పాక కూడా సకాలంలో కదల్లేదు. పోర్టుకు వచ్చిన ఓడ కంటైనర్‌ను స్వేచ్ఛగా దించేసి తమిళనాడు వెళ్లిపోయింది. దర్యాప్తు సంస్థలు తీరిగ్గా విశాఖ వచ్చాయి. ఎందుకు రెండు రోజులు ఆలస్యమైందో ఆ సంస్థలే చెప్పాలి. వచ్చాక కూడా రాష్ట్ర ప్రభుత్వ అధికారుల, పోర్టు ఉద్యోగుల ఆటంకాల వలన దర్యాప్తులో జాప్యం జరిగిందని ఎఫ్‌ఐఆర్‌లో సిబిఐ పేర్కొంది. విశాఖ పోర్టు కేంద్ర బలగాల ఆధీనంలో ఉంటుంది. రాష్ట్ర అధికారులు, పోర్టు ఉద్యోగులు దర్యాప్తును అడ్డుకుంటుంటే సిబిఐ చోద్యం చూసిందెందుకు? దీనిపై విశాఖ పోలీస్ కమిషనర్ సాంకేతిక అంశంగా కొట్టిపడేశారు. సంధ్యా సంస్థపై సిబిఐ దాడులు చేసిందంటుండగా, కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి వద్ద మూడు రోజులుగా నిలిపిన ఆ సంస్థ బస్సును ఎవ్వరూ పట్టించుకోలేదు. ప్రజలు సమాచారం ఇచ్చాకనే కదిలారు. డ్రగ్స్ పట్టుబడి ఐదు రోజులవుతున్నా సిబిఐ దర్యాప్తు వీసమెత్తు కదలకపోవడంతో అనుమానాలు కలగడం సహజం. సంధ్యా సంస్థ ఓనర్లతో చంద్రబాబు, లోకేష్, పురందేశ్వరికి సంబంధ బాంధవ్యాలున్నాయని అధికార వైసిపి ఆరోపిస్తోంది. వైసిపి నేతలకే ఆ సంస్థ ప్రతినిధులతో మైత్రి బంధాలున్నాయని టిడిపి ప్రత్యారోపణలకు దిగింది. టిడిపి, వైసిపి, బిజెపి, జనసేన పరస్పర నిందాపర్వంతో డ్రగ్స్ వ్యాపారంలో ఆ నాలుగు పార్టీల నేతలకు సంబంధాలున్నాయని తేటతెల్లమౌతోంది. మధ్యలో బ్రిజిల్ అధ్యక్షుడు, వామపక్షవాది లూలాను లాగడంపై అసహ్యమేస్తోంది. ఇటీవలి కాలంలో ఎ.పి. గంజాయికి, డ్రగ్స్‌కు, అక్రమ మద్యానికి ఆలవాలంగా మారిందని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వంటి సంస్థల నివేదికలు చెబుతున్నాయి. రెండేళ్ల కింద అఫ్ఘనిస్థాన్ నుంచి విజయవాడ చిరునామాపై గుజరాత్ ముంద్రా పోర్టుకు వచ్చిన భారీ డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఆ కేసు ఏమైందో తెలీదు. ముంద్రా పోర్టు అదానీ చేతిలో ఉంది. విశాఖకు వచ్చిన డ్రగ్స్ కంటైనర్ దిగింది ముంబయికి చెందిన జెఎస్ బక్షి గ్రూపునకు చెందిన బెర్త్‌లోనే. ప్రైవేటు కంపెనీలు నిర్వహించే పోర్టులకు డ్రగ్స్ రావడం చూస్తున్నాం. అక్కడ చెకింగ్స్ ఉండవనే. విశాఖ పోర్ట్‌ను అదానీ శాసిస్తున్నారు. సర్కారు అండతో గంగవరం వశం చేసుకున్నారు. ప్రైవేటు పోర్టులు డ్రగ్స్‌కు, అక్రమ ఆయుధ వ్యాపారాలకు అడ్డాలుగా మారుతున్నాయనడానికి పలు ఉదంతాలున్నాయి. విశాఖ వంటి మేజర్ పోర్టును ప్రైవేటీకరిస్తే దేశ భద్రత ప్రమాదంలో పడుతుంది. విశాఖ డ్రగ్స్‌పై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలి. నిష్పాక్షికత కొరవడితే ప్రజలు నమ్మరు.

# పేదరికపు గణాంకాల గురించి మరొకసారి



ఈ మధ్య నీతి ఆయోగ్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి ఒక 'అద్భుతమైన' ప్రకటన చేశారు. 2022-23 వినిమయ ఖర్చు సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం మన దేశంలో పేదరికం 5 శాతం కన్నా దిగువకు పడిపోయిందట! దీనికి ప్రాతిపదిక ఏమిటి? సురేశ్ టెండూల్కర్ కమిటీ నిర్దేశించిన దారిద్ర్య రేఖ (2011-12 సంవత్సరం ప్రమాణంగా)ను వినిమయ ధరల సూచీలో వచ్చిన పెరుగుదల ప్రకారం తాజా పరిస్థితికి అనుగుణంగా సవరించి దానితో పోల్చితే 2022-23లో దేశ జనాభాలో ఆ రేఖ కన్నా దిగువన 5 శాతం కన్నా తక్కువే ఉన్నారట!

టెండూల్కర్ కమిటీ 2011-12 సంవత్సరానికిగాను దారిద్ర్య రేఖను నిర్ణయించినదానికి ప్రమాణాలు లేదా ప్రాతిపదిక ఏమిటి? కనీసం ఒక కుటుంబానికి ఏయే సరుకులు, సేవలు ఏయే మేరకు అవసరం అవుతాయి, ఒక వ్యక్తి కనీసం ఎన్ని క్యాలరీల శక్తినిచ్చే ఆహారాన్ని రోజూ తీసుకోవాలి వంటి ప్రమాణాలు ఏవీ పరిగణించలేదు. ఏకపక్షంగా ఆ దారిద్ర్య రేఖను నిర్ణయించారు. దానిని కూడా ఈ ప్రభుత్వం ఇప్పుడు వినిమయ ధరల సూచీకి అనుగుణంగా సవరించారు. ఈ వినిమయ ధరల సూచీ విద్య, వైద్యం వంటి సేవలు ప్రైవేటీకరించబడిన వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవు. అందుచేత వాస్తవ పెరుగుదలను అవి పూర్తిగా ప్రతిబింబించవు. ఇక 2022-23లో చేపట్టిన వినిమయ సర్వే అంతకు పూర్వపు సర్వేల విధానాన్నే అనుసరించి వుంటే పోల్చడానికి వీలు ఉండేది. కాని అంతకు ముందరి సర్వేలకు భిన్నంగా ఈ సర్వే జరిగింది. అందుచేత ఈ సర్వేలో వచ్చిన వివరాలను అంతకు పూర్వపు సర్వేలతో సరిపోల్చడానికి సాధ్యం కాదు. పైగా ఈ తాజా సర్వే వివరాలు పూర్తిగా ఇంకా వెల్లడి కాలేదు. అందుచేత నీతి ఆయోగ్ ప్రకటించినట్టు పేదరికం జనాభాలో 5 శాతం కన్నా తక్కువ అని నిర్ధారించడానికి తగిన ఆధారాలు లేవు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి మనకు లభిస్తున్న తక్కిన సమాచారంతో పోల్చి చూసినప్పుడు పేదరికం తగ్గిపోయిందన్న ప్రచారం ఎన్నికల సమయంలో ప్రభుత్వం చేసుకోడానికి వీలుగా ఈ ప్రకటన వెలువడిందన్న నిర్ధారణకు రాక తప్పదు. ఆ ఇతర సమాచారం ఏమిటో చూద్దాం. 2017-18లో చేపట్టిన వినిమయ సర్వే వెల్లడించిన వివరాలు ఎంత దయనీయ పరిస్థితిని వెల్లడించాయంటే ఆ సర్వే వివరాలను ప్రభుత్వం బహిరంగ పరచడానికి సిద్ధపడలేదు. వాటిని వెనక్కి తీసేసుకున్నారు. ఈ లోపు మనకు పొక్కిన సమాచారాన్నిబట్టి కనీస పౌష్టికాహారం (ప్లానింగ్ కమిషన్ అప్పుడు నిర్ధారించిన ప్రకారం రోజుకు 2100 క్యాలరీలు పట్టణాలలో. అదే గ్రామాల్లోనైతే రోజుకు 2200 క్యాలరీలు) పొందలేకపోతున్నవారు 1993-94లో 57 శాతం ఉంటే అది 2017-18 నాటికి 60 శాతానికి పెరిగింది. ఇది పట్టణాలలోని పరిస్థితి. ఇక గ్రామీణ ప్రాంతాలకు వస్తే 1993-94లో 57 శాతం, 2011-12లో 65 శాతం ఉన్నది కాస్తా 2017-18కి 80 శాతానికి అమాంతం పెరిగిపోయింది. అంటే పేదరికం 2011-12 నుంచి 2017-18 మధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. ఆ తర్వాత మనం కరోనా మహమ్మారి బారిన పడ్డాం. దానికి లాక్‌డౌన్ తోడైంది. దాంతో ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. కరోనాకు మునుపు ఉన్న నిరుద్యోగం కన్నా ఎక్కువగా నేడు నిరుద్యోగం తాండవమాడుతోంది. 2017-18 నాటి పరిస్థితినైనా అధిగమించగలిగామా లేదా అన్నదే సందేహాస్పదంగా ఉంది. అటువంటప్పుడు 2011-12 నాటి పరిస్థితిని కూడా అధిగమించి పేదరికాన్ని ఏకంగా 5 శాతం కన్నా తక్కువకి తగ్గించేశామని చెప్పుకోవడం ఏ మాత్రమూ విశ్వసనీయంగా లేదు. ఎన్ని క్యాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకుంటున్నారు అన్నదే పేదరికానికి కొలబద్ద కాజాలదు అని వాదించేవారున్నారు. వారి వాదన ఒక పొరపాటు అవగాహన మీద ఆధారపడి వుంది. కేవలం క్యాలరీల ప్రాతిపదికను ఒక్కదానిని మాత్రమే పేదరికాన్ని అంచనా వేయడానికి కొలబద్దగా తీసుకోవాలన్నది కాదు ఇక్కడ మనం చెప్పేది. నికర ఆదాయాల్లో పెరగుదల వచ్చినప్పుడు తీసుకునే ఆహారపు క్యాలరీల విలువ కూడా పెరగాలి అన్నదే ఇక్కడ మన వాదన. ఒకవైపు ఆదాయం పెరిగినా తీసుకునే ఆహారపు క్యాలరీల విలువ తగ్గవచ్చు అన్న వాదన పూర్తిగా తప్పు. కేవలం నిజ వేతనాలు తగ్గిపోయినప్పుడు మాత్రమే తీసుకునే ఆహారపు కేలరీల విలువ తగ్గిపోతుంది. ప్రపంచ దేశాల గణాంకాలను పరిశీలించినప్పుడు తలసరి ఆదాయం పెరుగుదలకు, తలసరి ఆహారధాన్యాల వినియోగం పెరుగుదలకు ప్రత్యక్ష సంబంధం ఉంది అని స్పష్టంగా నిర్ధారణ అయింది. మన దేశంలో ఆదాయాలు ఎంతెంత వస్తున్నాయి అన్నదానికి సంబంధించిన గణాంకాలు ఏవీ లేవు. కేవలం వినిమయానికి చేస్తున్న ఖర్చుల గణాంకాలు మాత్రం లభ్యమౌతున్నాయి. ఈ ఖర్చులను ఒక దీర్ఘకాలంలో పోల్చి చూడాలంటే ధరల సూచీ ఆధారంగా వాటిని సవరించడం ఒక్కటే మార్గం. కాని ఆ ధరల సూచికలకున్న లోపాల దృష్ట్యా అవి ఆదాయాల పెరుగుదలను సక్రమంగా అంచనా వేయడానికి తోడ్పడవు. ఇక తీసుకునే ఆహారపు క్యాలరీల విలువను బట్టి పోల్చి చూడడం ఒక్కటే మన ముందున్న నమ్మదగిన విధానం. దానిని బట్టి చూస్తే 2017-18 వరకూ మన దేశంలో పేదరికం పెరుగుతూనే వచ్చింది. ఇక ఆ తర్వాత వివరాలే లేవు. తాజాగా 2022-23కు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన వినిమయ సర్వే వివరాలను ప్రభుత్వం వెల్లడి చేస్తే దేశంలో పేదరికం పరిస్థితిని మనం తాజాగా అంచనా వేయగలుగుతాము. అంతవరకూ మనం ఇతరత్రా లభిస్తున్న వివరాల మీద ఆధారపడక తప్పదు. అటువంటి పరోక్ష ఆధారాలలో మొదటిది జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే. 2019-21 వరకూ ఉన్న కాలానికి సంబంధించిన 5వ సర్వే ప్రకారం 2015-16తో పోల్చితే 2019-21 నాటికి రక్తహీనతతో బాధపడే మహిళలు (15 నుంచి 49 సంవత్సరాల మధ్య వయస్కులు) 53 శాతం నుండి 57 శాతానికి పెరిగారు. 2015-16లో 50 శాతం కన్నా ఎక్కువ జనాభా రక్తహీనతతో బాధపడే మహిళలు ఉన్న రాష్ట్రాలు 21 ఉంటే 2019-21 నాటికి వాటి సంఖ్య 25కి పెరిగింది. సంపన్న దేశాల మహిళలకు ఉపయోగించే ప్రమాణాలనే ఇక్కడ కూడా ఉపయోగించడం సరైనది కాదని వాదిస్తున్న వారున్నారు. కాని ఇక్కడ ప్రమాణాలేమిటి అన్నది కాదు ప్రధానం. అవే ప్రమాణాలను గతంలోను, ఇప్పుడు ఉపయోగిస్తున్నాం. అయినా గతంలో పోల్చితే ఇప్పుడు రక్తహీనత పెరిగింది. అదీ ప్రధానం. రెండవ పరోక్ష ఆధారం ప్రపంచ ఆకలి సూచిక. ప్రపంచ ఆకలి సూచిక అట్టడుగున్న ఉన్న 125 దేశాలను పరిశీలిస్తుంది. అందులో మన దేశం 2023లో 111వ స్థానంలో ఉంది. ఆకలి సూచికను లెక్కిస్తున్న విధానం సక్రమంగా లేదని మన ప్రభుత్వం అభ్యంతరం పెడుతోంది. ఆ విధానంలోని లోపాల మాట ఎలా ఉన్నా, వారు ఒకటే విధానాన్ని కొనసాగిస్తున్నారు. అటువంటప్పుడు తలసరి ఆదాయాలు గణనీయంగా పెరిగిపోతున్నాయంటూ చెప్పుకుంటున్న మన దేశం ఆకలి సూచికలో దిగజారవలసిన పరిస్థితి ఎందుకొచ్చింది? దారిద్ర్య రేఖకు దిగువన ఉండేవారి సంఖ్య బాగా తగ్గిపోయిందని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఆకలి సూచికలో మన దేశం స్థానం దిగజారిపోడానికి కారణం ఏమిటో చెప్పగలదా?

కేవలం ఆకలి సూచిక ఒక్కటే కాదు. తగినంత శక్తి లేని పిల్లలు, వివిధ లోపాలతో జన్మించే పిల్లలు, పెరుగుదల లేకుండా నిలిచిపోయిన పిల్లలు, చిన్న పిల్లల మరణాలు-ఇవన్నీ కూడా కొన్ని ప్రమాణాలే. వాటిని బట్టి చూసినా 2008తో పోల్చినప్పుడు 2023 నాటికి మన పరిస్థితి ఘోరంగా దిగజారిపోయింది. అందుచేత అల్పాదాయ వర్గాల ఆదాయాలు పెరిగాయి అని చెప్పుకుంటున్న దానిలో ఏమాత్రమూ వాస్తవం లేదు.

ఇక తల్లిపాలు తప్ప వేరే ఇతర ఆహారం ఏదీ పొందలేని చిన్న పిల్లలు (6 నెలల నుండి 23 నెలల వయస్సు ఉండే చిన్న పిల్లలు) 67 లక్షలమంది 2023లో ఉన్నారు. ఈ వయస్సు పిల్లలకు తల్లిపాలతోబాటు ఇతరత్రా అదనపు ఆహారం కూడా అందాలి. కాని అలా పొందలేనివారు ఆ వయస్సుగల మొత్తం పిల్లల్లో 19.3 శాతం ఉన్నారంటే అది మన పేదరికానికి అద్దం పడుతుంది. ఈ విషయంలో మనకన్నా కేవలం రెండే రెండు దేశాలు వెనకబడివున్నాయి. అవి గినీ (21.8 శాతం), మాలి (20.5 శాతం). మన ప్రభుత్వం చెప్పుకుంటున్న గొప్పలు ఎంత బూటకమో దీనిని బట్టే చెప్పవచ్చు.

మన ప్రభుత్వం ఎన్ని గొప్పలు చెప్పుకుంటున్నా, యావత్ ప్రపంచానికీ మన దేశం పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న సంగతి బాగా తెలుసు. ఐరాస నివేదిక ప్రకారం ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎవో) దక్షిణాసియా దేశాలకు నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం పౌష్టికాహారం పొందలేకపోతున్నవారు భారత దేశంలో 74 శాతం ఉన్నారు. ఇది చేదు నిజం.

# మత ఆధారిత చట్టం రాజ్యాంగ విరుద్ధం




కోవిడ్ సమయంలో 2019లో పౌరసత్వ సవరణ చట్టాన్ని తెచ్చారు. నాలుగు సంవత్సరాల నిద్రాణ స్థితి తర్వాత%ొా% సార్వత్రిక ఎన్నికల పవనాలు వీస్తున్న వేళ%ొా%గణతంత్ర రాజ్య చైతన్యానికి, లౌకికవాదానికి తూట్లు పొడిచిన చట్టం రెక్కలు విప్పింది. మూడు పొరుగు ముస్లిం దేశాల నుండి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం కల్పించడాన్ని ఎవరూ అభ్యంతరం చెప్పరు. (అయితే, శరణార్థుల నుండి ముస్లింలను మినహాయించాలన్న నిబంధనే ఆమోదయోగ్యం కాదు. ఈ విధంగా ఎంత మంది ముస్లింలు మినహాయించ బడతారనే దానికంటే దాని వెనకున్న సూత్రం, వైఖరి అత్యంత ప్రమాదకరమైనవి. ఈ చట్టం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు వుండవని ఓ వైపు నుంచి ఓదార్పు వచనాలు వినబడుతున్నాయి. అయినప్పటికీ పౌరసత్వ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమైనది. ఎందుకంటే లౌకికవాదాన్ని రాజ్యాంగ ప్రాథమిక లక్షణంగా ప్రకటించిన మన దేశంలో%ొా%ఈ చట్టం మతం ఆధారంగా వివక్షకు వీలు కల్పిస్తున్నది. 2025లో జరుపుకోనున్న ఆర్ఎస్ఎస్ నూరేళ్ల ఉత్సవాల సందర్భంగా 'హిందూ రాష్ట్ర' ప్రకటనకు ఇదొక ముఖ్యమైన అడుగు. మానవత్వంపై ఆధారపడిన కొత్త రాజ్యాంగం వారి తక్షణ అవసరం కాదు. భారతదేశం యూదుల కోసం స్థాపించబడిన ఇజ్రాయిల్, ముస్లింల కోసం స్థాపించబడిన పాకిస్తాన్‌ల మాదిరిగా కాదు. ఇది భిన్నమైన దేశం. భారతదేశం అనేది ఒక మతం ఆధారంగా లేదా ఆ మతానికి చెందిన వారి కోసం అభివృద్ధి చేయబడిన భావన కాదు. ఈ కారణంగానే 'హిందూస్థాన్' అనే పేరు కూడా రాజ్యాంగ నిర్మాతలకు ఆమోదయోగ్యం కాలేదు. భారతదేశానికి అందరినీ కలుపుకుపోయే సంప్రదాయం వుంది. అయితే దానికి విరుద్ధమైన నిర్ణయం తీసుకున్నప్పుడు%ొా%అది రాజ్యాంగం, సంప్రదాయం, చరిత్ర పట్ల వివక్షగా మారుతుంది. పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించడానికి ఇదే ప్రధాన కారణం. ఈ కొత్త చట్టం భారతదేశంలోని ముస్లింల పౌరసత్వాన్ని తీసివేసేందుకు ఉద్దేశించినదని ఎవరూ ఆందోళన చెందరు. అయితే కొందరి పౌరసత్వాన్ని తీసివేయడానికి కాదుగానీ కొందరికి పౌరసత్వాన్ని ఇవ్వకూడదని ఈ చట్టం చేశారు. దేశంలోని శరణార్థులు, వలసదారులకు షరతులతో కూడిన పౌరసత్వం మంజూరు చేసినప్పుడు వివక్షను ఆరోపించలేమని చట్టాన్ని ప్రతిపాదించిన వారంటున్నారు. అదేమంటే వారికి పౌరసత్వం లేదు కనుక అంటున్నారు.

పాలకుల పరస్పర చర్యలు, లావాదేవీలలో వివక్ష ఉండరాదని రాజ్యాంగంలో ఉంది. ఆర్టికల్ 14 ప్రకారం, పౌరులు కాని వారిపై కూడా వివక్ష ఉండకూడదు. రాజ్యాంగాన్ని చదవని వారు కూడా ముస్లిమేతర శరణార్థులకు పౌరసత్వం కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పగలరు. సుప్రీంకోర్టు అందుకు భిన్నమైన వైఖరిని తీసుకోదు. దీనికి సంబంధించి కోర్టులో దాదాపు 250 పిటిషన్లు అపరిష్కృతంగా పడివున్నాయి. మత ప్రాతిపదికన పౌరసత్వాన్ని మంజూరు చేయడం లేదా తిరస్కరించడం రాజ్యాంగ స్ఫూర్తికి, భారతదేశ స్ఫూర్తికి అనుగుణంగా లేదు. న్యాయ సమీక్ష ప్రత్యేక అధికారాన్ని ఉపయోగించడం ద్వారా రాజ్యాంగ ప్రాథమిక స్వభావానికి విరుద్ధంగా ఉన్న చట్టాన్ని సుప్రీంకోర్టు కొట్టివేయవచ్చు. సుప్రీంకోర్టు ఈ అధికారాన్ని ఈ కేసులో కాకపోయినా మరొక కేసులో అయినా ఉపయోగించాలి. ఈ విషయమై కోర్టు జోక్యమే కాకుండా ప్రజల స్పందన కూడా బలంగా ఉంది. ప్రజాస్వామ్యంలో నిరసనలను క్రూరంగా అణచివేయడం కుదరదు. ఐక్యరాజ్యసమితి లేదా యూరోపియన్ యూనియన్ ఆమోదించలేని వివాదాస్పద చట్టంలో భారత పార్లమెంటు మతపరమైన ద్వేషాన్ని వ్యక్తం చేసింది. అయితే పౌరసత్వ సవరణ చట్టం గురించి కూడా బిబిసి డాక్యుమెంటరీలో ప్రధానంగా వచ్చింది.

ఇది ప్రభుత్వాన్ని చికాకు పెట్టింది. సమస్యను ముస్లింలకే పరిమితం చేయడం ప్రమాదకరం. మతం ఆధారంగా వైస్రాయ్ కర్జన్ చేసిన బెంగాల్ విభజన చివరికి భారతదేశ విభజనకు దారితీసినట్లే, అమిత్ షా 'పౌరసత్వ సవరణ చట్టం' చాలా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. లౌకిక సమాజం ఈ సవాలును స్వీకరించాలి. లౌకిక, గణతంత్ర అస్తిత్వాన్ని ప్రభావితం చేసే సమస్యను మత తీవ్రవాద ఉద్యమాలకు విడిచిపెట్టకూడదు. ఈ విషయంలో కేరళ మార్గదర్శకంగా నిలిచింది. అపూర్వమైన పరిస్థితులు అపూర్వమైన ప్రతిస్పందనను కోరుతున్నాయి. తర్వాత పొంచివున్న ముప్పు 'నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్' (ఎన్ఆర్‌సి). పౌరసత్వంలో మతపరమైన వివక్షకు అవకాశం లేనట్లయితే%ొా%రిజిస్టర్ నిర్మాణంలో రాజ్యాంగబద్ధంగా రూపొందించబడిన సూత్రం కూడా అమలులోకి వస్తుంది. దీన్ని పౌరసత్వ సవరణ చట్టం కంటే తీవ్రమైన అంశంగా తీసుకోవాలి. పౌరసత్వాన్ని నిర్ణయించే, నిలుపుకునే ప్రక్రియలో మతం ఒక అంశం కాకూడదు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో అస్సాం కేంద్రంగా పౌరసత్వ రిజిస్టర్‌ను రూపొందించడం బిజెపికి ఏ మాత్రం సంతోషాన్ని ఇవ్వలేదు. 1.9 లక్షల మంది (జనాభాలో 6 శాతం) త్రిశాంక్‌లో ఉన్నారు. వీరిలో గణనీయమైన సంఖ్యలో బంగ్లాదేశ్‌కు చెందిన బెంగాలీ హిందువులు ఉన్నారు. ఇక్కడ హిందువులను అంగీకరించి ముస్లింలను తిరస్కరించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అస్సాంలో సమస్య మతం కాదు.

'పరాత' తెగ బెంగాలీలను జాబితా నుంచి తప్పించాలన్నారు. అవిభక్త అస్సాంలో 1960 నుంచి కొనసాగుతున్న సమస్య ఇది. ఈ కారణంగానే అస్సాం రాజకీయాలను మార్చివేసేలా పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి. బయటి వారికి వసతి కల్పించేందుకు ఈశాన్య రాష్ట్రాలు సిద్ధంగా లేవు.

పుట్టిన భూమి, నివాస స్థలం ప్రాతిపదికగా రాజ్యాంగం పౌరసత్వాన్ని నిర్దేశిస్తున్నది. పౌరసత్వాన్ని పొందేందుకు చట్ట ప్రకారం అనేక షరతులున్నాయి. ఇందులో పొందుపరిచిన ఒక షరతు ఆధారంగానే సోనియా గాంధీ పౌరసత్వం పొందారు. పౌరసత్వం ఇవ్వడంలో ఏ సందర్భంలోనూ మతాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. అణగారిన, బహిష్కరించబడిన వారిని-తోటి మనుషులుగా ఆదరిద్దాం. ఎందుకంటే ఇక్కడ మతానికి స్థానం లేదు. మన రాజ్యాంగం ఏ మతాన్ని గుర్తించలేదు.